జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 11 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 285 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమెరికా బాటలోనే బ్రిటన్

- అక్రమ వలసదారులకు యూకే కొరడా..
- పార్లమెంటులో కొత్త బిల్లు!
- బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది

2

## మణిపూర్‌లో కొత్త పొత్తు!

- ఇలా రాజీనామా చేశారో లేదో.. మళ్లీ జత కట్టేశారు..!
- ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది.
- మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ..

2



## ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్!

- కుంభమేళాకు వెళ్లే దారిలో 350కి.మీ. నిలిచిన వాహనాలు
- సుమారు 48 గంటలుగా ట్రాఫిక్‌లో చిక్కుకున్నాం
- 50 కిలోమీటర్లు వెళ్లేందుకు దాదాపు 12 గంటల సమయం పడతుందని ఓ వ్యక్తి ఆవేదన
- భక్తుల రద్దీని నియంత్రించలేని కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను అధికారులు తాత్కాలికంగా మూసివేసినట్లు వదంతులు

2లో

## 'ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి

- ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై దృష్టి'
- 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో పాల్గొన్న మోదీ
- పరీక్షల వేళ ఒత్తిడిని తట్టుకోవడంపై విద్యార్థులకు ప్రధాని సూచనలు
- సవాళ్లను ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సలహాలు

2



## త్రివేణి సంగమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుణ్యస్నానం

- మహా కుంభమేళాలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- త్రివేణి సంగమంలో పుణ్య స్నానం
- రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం

2



## 14 కోట్ల మంది నష్టపోతున్నారు



- తక్షణమే జనగణన చేపట్టాలి'
- "2021కల్లా జనగణన చేపట్టాల్సి ఉంది.
- కానీ ఇప్పటికీ జనగణన ఎప్పుడు జరుగుతుందో స్పష్టత లేదు.
- జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సోనియా గాంధీ
- రాజ్యసభ జీరో అవర్‌లో తొలిసారి మాట్లాడిన కాంగ్రెస్ అగ్రనేత

2లో

# తగిన సమయం అంటే ఏంటి?



- ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం.
- తమకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజులు సమయం కావాలని కోరారు
- రోహ్గతి విజ్ఞప్తిపై స్పందించిన అత్యున్నత న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది
- పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్ట్రేషన్‌కు గురి చేయొద్దు. ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయి.
- తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు

2లో

# దాడి చేసిన వారిపై కఠిన చర్యలు



- రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్.. కీలక ఆదేశాలు
- చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్
- ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి
- రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించిన ముఖ్యమంత్రి
- దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

ప్రజా జ్యోతి హైదరాబాద్

మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. - మిగతా2లో

# ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక!

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం



- ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందాలని వెల్లడి
- గనులు, ఖనిజాభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష
- వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచన
- ఇసుకను అక్రమంగా తరలిస్తే ఉపేక్షించవద్దన్న ముఖ్యమంత్రి

ప్రజా జ్యోతి హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన సీఎం అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలని, ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు - మిగతా2లో



## ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు

- ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు తావులేదు'
- చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను
- అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం,బాధాకరం

ప్రజా జ్యోతి ఢిల్లీ

చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఖండించారు. 'చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం, బాధాకరం, దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, - మిగతా2లో

# నువ్వు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా



- ఒక్కో రైతుకు ప్రభుత్వం రూ. 17,500 బాకీ ఉంది
- రాష్ట్రంలో 25 శాతం మంది రైతులకు కూడ రుణమాఫీ కాలేదు
- తమ హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాల్లో రైతుబంధు వేశాం
- ఈ ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు 17 వేల 500 రూపాయలు బాకీ ఉంది
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

ప్రజా జ్యోతి నారాయణపేటజిల్లా

ఏడాదిగా కొడంగల్‌లో దుర్యోధనుడి పాలన సాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సోమవారం ఫిబ్రవరి 10) కోస్గిలో జరిగిన బీఆర్ఎస్ 'రైతుదీక్ష'లో కేటీఆర్ మాట్లాడారు.'ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది. 14 నెలలుగా రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం పని చేస్తున్నాడు. అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజుకున్నాడు. కుట్రతో అదానీకి,తన అల్లుడి కంపెనీకి భూములు ఇస్తున్నాడు. బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయించారు.లగచర్ల బాధితుల తరపున బీఆర్ఎస్ ఢిల్లీలో పోరాడింది. గిరిజనులు తలచుకుంటే రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో - మిగతా3లో

## త్రివేణి సంగమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుణ్యస్నానం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం అయిన మహా కుంభమేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం త్రివేణి సంగమం వద్ద ఆమె పుణ్యస్నానం ఆచరించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం చేశారు. ప్రయాగ్‌రాజ్ చేరుకున్న రాష్ట్రపతికి ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. తర్వాత వారితో కలిసి ద్రౌపదీ ముర్ము బోటులో పర్యటించారు. మార్గమధ్యంలో వలస పక్షులకు ఆమె ఆహారం అందించారు. అనంతరం త్రివేణి సంగమం వద్దకు చేరుకుని, పుణ్యస్నానం ఆచరించి, పూజలు చేశారు. సోమవారం ఉదయమే ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మహా కుంభమేళాను సందర్శించి పవిత్ర స్నానం చేశారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యుల కూడా త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమయ్యింది. భారత్‌తోపాటు విదేశాల నుంచి భారీసంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. ఫిబ్రవరి 26 వరకు ఈ వేడుక జరగనుంది. ఇప్పటివరకు పలువురు రాజకీయ, సినీ, వ్యాపారరంగాలతో పాటు పలువురు ప్రముఖులు, సామాన్య పౌరులు కలిపి 44 కోట్ల మంది పుణ్యస్నానం ఆచరించారని యూపీ ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.

## 'ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి

ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండి పరీక్షలకు సిద్ధం కావాలని ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై సరిగా దృష్టి పెట్టగలుగుతారని చెప్పారు. సోమవారం దిల్లీలోని సుందర్ నర్సరీలో ప్రధాని మోదీ "పరీక్షా పే చర్చ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు- సవాళ్లను ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సలహాలు ఇచ్చారు. అలాగే పరీక్షలపై విద్యార్థుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. "అనారోగ్యకర ఆహారాలు నీరసింపజేస్తాయి. దినచర్య, అధ్యయన సమయం రూపొందించుకోవాలి. విద్యార్థులు విశ్రాంతికి తగిన సమయం కేటాయించాలి. నిద్ర, పోషకాహారం చాలా ముఖ్యం. అందరూ సూర్యోదయాన్ని ఆస్వాదించాలి. అస్వస్థతకు గురికాలేదంటే ఆరోగ్యంగా ఉన్నట్లు కాదు. ఆరోగ్యాన్ని సమతుల్యంగా ఉంచుకోవాలి. నిద్ర పూర్తిగా పడుతుందా లేదా? అది కూడా పోషణపై ఆధారపడి ఉంటుంది. చాలా మంది పరీక్షల సమయంలోనే నిద్ర బాగా వస్తుందని అంటారు. పోషణలో శరీర ఆరోగ్యం, ఫిట్‌నెస్ సాధించడంలో నిద్ర పాత్ర చాలా ఎక్కువ. ఇప్పుడు వైద్యశాస్త్రంలో దానిపై దృష్టి కేంద్రీకరించారు. ఒక రోగి వస్తే నిద్ర ఎలా ఉంది? ఎన్ని గంటలు పడుకుంటారు? వంటి అంశాలను అధ్యయనం చేస్తున్నారు. ఉదయాన్నే ఎండలో నిలబడడం అందరికీ అవసరం. శరీరంపై వీలైనంత ఎక్కువగా సూర్య కిరణాలు నేరుగా పడేలా రెండు నిమిషాలు, ఐదు నిమిషాలు, ఏడు నిమిషాలు ఎంత వీలైతే అంతగా పడేలా చూసుకోవాలి. మేము బడికి వెళ్లేటపుడు పడుతుంటాయి కాదా అంటారేమో- అలా కాదు."

**ఒత్తిడి ఉన్నా పట్టించుకోవద్దు**

ఎలాంటి ఒత్తిడి ఉన్నా పట్టించుకోకుండా స్వతహాగా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు మోదీ. క్రికెట్‌లో ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ బ్యాటర్ బాల్‌పై మాత్రమే దృష్టిపెట్టి సిక్స్, ఫోర్ ఎలా కొడతాడో అలాగే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి చదువుపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. విద్యార్థులకు కుటుంబమే విశ్వవిద్యాలయం వంటిదని అన్నారు. అందరికీ 24 గంటల సమయమే ఉంటుందన్న ఆయన ఉన్న సమయాన్ని సరిగ్గా ఎలా ఉపయోగించుకోవాలో ప్రణాళిక రచించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ వర్తమానంపై దృష్టిపెట్టి ఏకాగ్రతతో చదువుకోవాలని కోరారు.

## తగిన సమయం అంటే ఏంటి?

**ఢిల్లీ:** బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ ఫిబ్రవరి 18కి వాయిదా పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సమయంలో తెలంగాణ స్పీకర్ తరుపున ముకుల్ రోహ్గతి వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. తమకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజులు సమయం కావాలని కోరారు. రోహ్గతి విజ్ఞప్తిపై స్పందించిన అత్యున్నత న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్ట్రేషన్‌కు గురి చేయొద్దు. ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయి. తగిన సమయం అంటే ఏంటి? అని ప్రశ్నించింది. పార్టీ మారి పది నెలలు అవుతుంది. ఇది రీజనబుల్ టైం కాదా? అని వ్యాఖ్యానించింది. అందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన టైం ప్రకారం.. రీజనబుల్ టైం అంటే మూడు నెలలే అంటే బీఆర్ఎస్ తరుపు న్యాయవాది తన వాదనల్ని వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విచారణను వాయిదా వేసింది. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్,అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి , సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించిన సంగతి తెలిసిందే. వీళ్లపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు.

**In the Court of Pri Junior Civil Judge at Adilabad (T.S)**
**O.S. No. 36 /2023**

Between:
Canara Bank ...Plaintiff
And
M/s., Veera Fashion Mall & Others ... Defendants
to
1.M/s., Veera Fashion Mall, Prop: Papinwar Rajesh
C/o Uttanwar Cycle Store, M.G. Road, Adilabad.
2.Papinwar Rajesh S/o Papinwar Suryakanth
Age. 42 Yrs, Occ: Business,
R/o Flat No. 202, Balaji Residency, Bhukthapur, Adilabad
3.G. Rajinish Rao S/o Sudhakar, :
R/o H. No. 13-188, Vidyanagar, Adilabad

Whereas, the Plaintiff has instituted a suit for the recovery against you for Rs. 2,51,571/-

You are here by required to appear to in this court on 25-02-2025 at 10-30 A.M in person or by pleader duly instructed able to answer all material question relating to the above proceeding.

Also take notice that in default of your appearance on the aforesaid day these issues will be settled and the petitioner hear and determined in your absence. You shall also bring with you or send by your pleader any document on which intend to rely in support of defence, you are required to file a written statement in the court.

Sd/-
Bipin Kumar Patel
Advocate for the Plaintiff,
ADARSH Building,
N.H.No.7, Adilabad
Mobile: 09963934500

Dt:10-02-2025

# ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్!

ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తడం వల్ల భారీ ఎత్తున వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిద్దామని వచ్చిన లక్షలాది భక్తులు రహదారులపై చిక్కుకున్నారు. ఫలితంగా యూపీ పోలీసు యంత్రాంగం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో రాకపోకలను నిలిపివేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 300 కిలోమీటర్ల మేర వాహన రాకపోకలకు అంతరాయం కలిగినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

సుమారు 48 గంటలుగా ట్రాఫిక్‌లో చిక్కుకున్నామని, 50 కిలోమీటర్లు వెళ్లేందుకు దాదాపు 12 గంటల సమయం పడతుందని ఓ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల రద్దీని నియంత్రించలేని కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను అధికారులు తాత్కాలికంగా మూసివేసినట్లు వదంతులు వెలువడ్డాయి. అయితే అవి అసత్య వార్తలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కొట్టిపారేశారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఎనిమిది రైల్వేస్టేషన్లు సజావుగా నడుస్తున్నాయని స్పష్టం చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ల నుంచి ఆదివారం 330 రైళ్లు బయలుదేరినట్లు వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తుల వాహనాల కారణంగా కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్‌జాం అయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ మరో రెండు రోజులు ప్రయాగ్‌రాజ్ యాత్ర వాయిదా వేసుకోవాలని కుంభమేళాకు వెళ్లే భక్తులకు విజ్ఞప్తి చేశారు.

**'భక్తులూ మనుషులే- కనికరించండి!'**

ప్రయాగ్‌రాజ్‌కు దారితీసే మార్గాల్లో భారీ ట్రాఫిక్‌జామ్ నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్‌పై సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాహాకుంభమేళా ఏర్పాట్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రాఫిక్‌జాం కారణంగా రహదారులపై చిక్కుకున్న లక్షలాది మంది భక్తులు ఆకలి, దాహంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడం వల్ల భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించిపోతున్నారని పేర్కొన్నారు. సామాన్య భక్తులూ మనుషులే అనీ మానవతా దృక్పథంలో వాళ్లకీ అత్యవసర ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

**'ప్లేస్? చాలక రైలు ఇంజిన్?లోకి జనం!'**

ప్రయాగ్‌రాజ్ ప్రవేశం సమీపంలో నవాబగంజ్‌లో 30 కిలోమీటర్లు, గౌహానియాలో 16 కిలోమీటర్లు, వారణాసి మార్గంలో 12 నుంచి 15 కలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయినట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. విపరీతమైన రద్దీ కారణంగా రైలు ఇంజిన్‌లోకి కూడా ప్రయాణికులు ప్రవేశిస్తున్నారని, కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జాం కారణంగా జనజీవనం స్తంభించిందని మండిపడ్డారు. మహాకుంభమేళాలో ఇప్పటివరకు దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.

**ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్? జామ్!**

ప్రయాగ్?రాజ్?కు వెళ్లే జబల్?పుర్-రేవా రహదారిపై దాదాపు 350 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్? ఏర్పడింది. భారతదేశ చరిత్రలో ఇంతలా రోడ్లపై వాహనాలు నిలిచిపోవడం చాలా అరుదు. ఇప్పటికి ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్? జామ్? చైనా పేరిట ఉంది. చైనా రాజధాని బీజింగ్?లో 2010లో 100 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాదాపు 12 రోజుల పాటు ప్రజలు అప్పుడు ట్రాఫిక్?లో ఇరుక్కున్నారు. ఇది గిన్నిస్? బుక్? ఆఫ్? వరల్డ్? రికార్డ్స్?లోకి కూడా ఎక్కింది. 2012లో బ్రెజిల్?లోని సావోల పాలోలో 300 కిలోమీటర్లు జామ్? అయిన ట్రాఫిక్?లో వాహనదారులు 12-15 గంటలు చిక్కుకుపోయారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక!

-మొదటిపేజీ తరువాయి

చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలని అన్నారు. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలని, ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఏరియాలవారీగా సమీప ఇసుక రీచ్?ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా సిస్టం ఉండాలన్న సీఎం వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో భాగంగా సొంత స్థలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే. రూ.5లక్షలు సాయంలోనే ఇంటి నిర్మాణం పూర్తి అయ్యేలా : ఒక్కో లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలు కేటాయించనుంది. ఈ రూ.5లక్షలతోనే ఏ విధంగా ఇల్లు నిర్మించుకోవచ్చనేది ప్రయోగాత్మకంగా చూపడానికే ఇందిరమ్మ నమూనా ఇళ్లను తయారు చేస్తున్నారు.

**ఆ బాధ్యత హైడ్రాకు ఇవ్వాలి**

హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణా కట్టడి బాధ్యతను హైడ్రాకు అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇసుక కోసం బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఈ కొలతలు పాటిస్తే**

ఇంటి నిర్మాణానికి కనీసం 60 గజాల స్థలం ఉండాలని నిబంధన విధించింది. ఇందులో స్లాబ్ ఏరియా 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటుంది. 10.5 పొడవు, 12.5 వెడల్పుతో పడక గది నిర్మించనున్నారు. 6.9 వెడల్పు, 10 చదరపు అడుగుల విస్తీర్ణంతో వంట గది, 9 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పుతో ముందు గది నిర్మాణం చేయనున్నారు. డాబా పైకి మెట్లు అనేది వారి ఇష్టం. దీంతో పాటు టాయిలెట్స్, సాన్నాల గది ఏర్పాటు చేయనున్నారు. ఇంటి నిర్మాణం 8 పిల్లర్లలోనే పూర్తి చేసేలా నమూనాను రూపొందించారు. సంబంధించి మ్యాప్ బట్టి లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాల్సి ఉంది.

# అమెరికా బాటలోనే బ్రిటన్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులను నియమించుకునే వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసల విభాగం అధికారులు ఏకంగా 5 వేల సార్లు రెయిడ్లు నిర్వహించారని పేర్కొంది. అక్రమ వలసదారులకు పని కల్పించే నెయిల్ బార్స్, షాపులు, వేప్ షాపులు, రెస్టారెంట్లు, కార్ వాష్ షాపుల్లో మెరుపు తనిఖీలు నిర్వహించి 4 వేల అరెస్టులు చేసినట్టు పేర్కొంది. కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే అధికంగా అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. ఈ కాలంలో మొత్తం 16 వేల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించినట్టు కూడా వెల్లడించింది. అక్రమ వలసదారులను సొంత దేశాలకు తరలిస్తున్న వీడియో ఒకటి విడుదల చేద్దామని యూకే ప్రభుత్వం భావిస్తుండగా అప్పుడే విమర్శలు మొదలయ్యాయి మరోవైపు, అక్రమవలసలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరిని యూకే హోమ్ ఆఫీస్ మినిస్టర్ ఆంజెలా ఈగల్ సమర్థించుకున్నారు. "నిబంధనలను



గౌరవించి అమలు చేసే వ్యవస్థ బ్రిటన్‌లో ఉంది. నిబంధనల అమలు అందరికీ స్పష్టంగా కనిపించడం కూడా ముఖ్యమే. యూకేపై ఆశలతో అక్రమంగా ఇక్కడకు వచ్చే వారి భవితవ్యం ఏమిటో తెలిసేలా సందేశం పంపించాలి" అని ఆమె పేర్కొన్నారు. బ్రిటన్‌లో సులువుగా బతుకుతెరువు లభిస్తుందన్న భావన అక్రమ వలసదారులను యూకేవైపు ఆకర్షిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో, అక్రమ వలసదారులకు ఉపాధి కల్పించే సంస్థలు, వ్యాపారాలను టార్గెట్ చేస్తోంది. గతేడాది ఇంగ్లిష్ ఛానల్ దాటి 38 వేల పైచిలుకు మంది బ్రిటన్‌లో ప్రవేశించారు. ఈ ప్రమాదకర ప్రయాణంలో మరో 70 మంది అసువులు బాసారు. అక్రమ వలసల వెనకున్న క్రిమినల్ గ్యాంగులు ప్రపంచ భద్రతకు ప్రమాదమని బ్రిటన్ ప్రధాని పేర్కొన్నారు. ఈ గ్యాంగులు ఉగ్రవాదులతో సమానమని వ్యాఖ్యానించారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసే బిల్లు సోమవారం పార్లమెంటు ముందుకు రానుంది. వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలను చేర్చారు. లేబర్ పార్టీకి సభలో ఉన్న మెజారిటీ రీత్యా ఈ బిల్లు సులభంగా పాసవుతుందని అక్కడి విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మ మానవ హక్కుల సంఘాలు మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉగ్రవాద చర్యల అడ్డుకట్టు వినియోగించే కఠిన నిబంధనలు ఇతర నేరాలపై ప్రయోగించడం విపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.

# మణిపూర్‌లో కొత్త పొత్తు!

**ఇంఫాల్:** మణిపూర్ సీఎంగా బీరెన్ సింగ్ ఇలా రాజీనామా చేశారో లేదో.. ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది. మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ.. బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది. మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా చోటు చేసుకుంటున్న హింసాకాండలో భాగంగా బీజేపీకి దూరంగా ఉంటోంది ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. దాంతోనే బీరెన్ సింగ్‌కు తమ మద్దతును ఉపసంహరించుకుంది ఎన్పీపీ. బీరెన్ నాయకత్వంలో మణిపూర్ అల్లర్లు చెలరేగినట్లు ఎన్పీపీ భావించింది. ఈ నేపథ్యంలో బీరెన్‌కు మద్దతును బహిరంగంగానే ఉపసంహరించుకుంది ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లను కట్టడి చేయడంలో విఫలమైనందున బీరెన్ రాజీనామా నిన్న( ఆదివారం) చేయక తప్పలేదు.

ఈరోజు(సోమవారం) బీజేపీతో జత కట్టేందుకు ఎన్పీపీ రెడీ అయ్యింది. తాము ఎన్డీఏలో భాగమేనని,కేవలం బీరెన్ సింగ్ నాయకత్వాన్నే వ్యతిరేకించామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్పీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ నూరల్ హసన్ ఓ ప్రకటన విడుదల చేశారు.మణిపూర్‌లో తిరిగి శాంతి నెలకొనడానికి 'బీరెన్ సింగ్ రాజీనామా అనేది ఆహ్వానించదగ్గ పరిణామం. మేము ఎప్పుడూ ఎన్డీఏలో భాగమే. బీజేపీతో కలిసి పనిచేస్తాం. మళ్లీమణిపూర్‌ను గాడిలో పెడతాం' అని అన్నారు. మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యే వై కేమచంద్ర సింగ్ మాట్లాడుతూ.. సీఎం ఎవరు అనే దానిపై హైకమాండ్ 'నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. పార్టీ సభ్యులంతా తప్పకుండా బీజేపీ హైకమాండ్ నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపారు. ప్రధానంగా మణిపూర్‌లో రెండు తెగల మధ్య చోటు చేసుకున్న వైరం కాస్తా పెద్దదై అల్లర్లు చెలరేగాయన్నారు. మొయితీ తెగ, కుకీ తెగల మధ్య వైరం రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందన్నారు.



కుకీలు ఉగ్రవాదులంటూ..

2022లొ మణిపూర్‌లో జరిగిన ఎన్నికల్లో సీఎంగా బీరెన్ సింగ్‌నే బీజేపీ అధిష్టానం తిరిగి నియమించిన సంగతి తెలిసిందే. అయితే 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరెన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మొయితీ%-%కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. 'ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ' అంటూ భాష్యం చెప్పారు. మొయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు. కానీ సీఎం హెూదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుం టున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. ఇరవై నెలల నుంచి మహెూగ్రంగా మండుతున్న మణిపూర్‌లో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అయినా అల్లర్లు అనేవి ఓ కొలిక్కి రాకపోవడంతో పాటు ఎన్పీపీ కూడా పట్టుబట్టుకుని కూర్చోని ఉండటంతో బీరెన్ రాజీనామా చేయకతప్పలేదు.

## తిరుపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు ప్రారంభం




**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** మండలంలోని తిరుపల్లి గ్రామానికి సోమవారం రోజున ఆర్టీసీ వారు నూతనంగా గ్రామంలో ఉన్న మహిళలు గ్రామస్తుల సౌకర్యార్థం కోసం ఫ్రీ బస్సును ప్రారంభించారు. బస్సు సమయం ప్రొద్దున 9:30 నిమిషములకు సాయంత్రం 8 గంటలకు రోజు రెండు ట్రిప్పులు వేస్తున్నామని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. తమ ఊరికి బస్సు రావడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల కన్వీనర్ వడ్నాల రాజేశ్వర్, ఆర్టీసీ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీడీసీ సభ్యులు సుభాష్ , గాండ్ల రవి, చుంచు లింగన్న , గాండ్ల గంగవ్వ , భీమేష్ , అశోక్, సల్దేరాజేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శానిటేషన్ డ్రైవ్ పై సమీక్ష సమావేశం



లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజున స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పై పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బందితో ఎంపీడీవో రాధా రాథోడ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం 10/2/2024 నుండి 15/2/2024 వరకు ఉంటుందని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఇందులో మురికి కాలువలు, ప్రభుత్వ కార్యాలయాలలో త్రాగునీటి వసతి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నసీరుద్దీన్ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర ఎమ్మెల్యే కు స్వాగతం పలికిన నిర్మల్ ఎమ్మెల్యే..



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 10 ( ప్రజాజ్యోతి )..** నిర్మల్ జిల్లాకు త్రిపుర గవర్నర్ రాకతొ నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఓ పాఠశాల కార్యక్రమానికి హాజరైనారు. ఇందులో జిల్లా, మండల బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శబరిమాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న అనిల్





**బోథ్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కుచులపూర్ గ్రామంలో గల శబరిమాత ఆలయ మొదటి వార్షికోత్సవానికి సోమవారం ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు నిర్వహించిన శబరిమాత పల్లకి ఊరేగింపులో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం గ్రామస్తులతో కలిసి భజన కీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమోహన్ ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లు బాధితులుకు అంద జేసిన ఏఎస్పీ



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో పలు కారణాల చేత బాధితులు పోగొట్టు కున్నటు వంటి మొబైల్ ఫోన్ లను తిరి గి స్వాధీన పరచుకొని, నూత న సాంకేతిక పరిజ్ఞాన మైన సి ఈ ఐ ఆర్ ద్వారా 19 మొబైల్ ఫోన్ లను తిరిగి కనుగొని బా ధితులకు జిల్లా అడిషనల్ ఎ స్పీ సురేందర్ రావు అందజేశా రు.

## మెప్మా సిబ్బంది చేతివాటం ....

### స్త్రీనిధి ప్రోత్సహకాలకు శట గో పం ... ?

### టాప్ టు బాటమ్ వంతు లేసు కొని పంచుకున్న వైనం ..?

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ మెప్మా లో అవినీ తి పర్వం రోజుకో కొత్త పుంత లు తొక్కుతోంది. అవినీతి చెద లు కోణాల నుండి ఉంటె కాపా డుకోవచ్చు కాని ఈ చేద చెట్టు మొదలు నుండే పాకుతోంది. చిన్నా పెద్దా అన్న తేడా లేకుం డా టాప్ టు బాటమ్ వంతులే సుకొని పంచుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. కింది స్థాయి లో పని చేసే రిసోర్స్ పర్సన్ లు సిబ్బంది చేతిలో కీలు బొ మ్మలుగా మారారు. ఆయా సం ఘాలు సమాఖ్యలకు చెందిన పదాదికారులు అర్పిలకు దా సోహం అంటున్నారు. ఇలా తిలా పాపం తలా పిడికెడు అన్నట్టు వ్యవహారం కొనసాగి స్తున్నారు. ఇదంతా ఎందుకు ఇలా జరుగుతుంది ? అసలు కారణాలు ఏమిటి ? దీని వెన కాల ఉన్న దేవరు ? అనే విష యాలు ఆరా తీస్తే విస్తుపోయే ఘటనలే గోచరిస్తున్నాయి... చెరువుకి కాపాల ఉండమని అధికారం ఇస్తే కాపలా ఉన్నట్టు నటించడం ఒక వంతు అయి తే " తెలుగులో ఓ సామెత కుడా ఉంది చెరువు కాసినోడు చెరువు నీళ్ళు తాగడా " అన్న చందంగా ఉంది. పరవాలేదు నీళ్ళు తాగితే చేరువేమి ఎండి పోదు ..చేపలేవి సచ్చిపోవు కాని ఇక్కడ మోటారు పంపు లు పెట్టి చెరువు ఖాళీ చేసి చే పల ప్రాణాలమీదకు తెస్తున్న ఘనుల గురించి మాట్లాడుకో వాలి. అసలు విషయానికొస్తే స్త్రీనిది రుణాలు మహిళా సం ఘాలకు అందజేస్తారు. ఇందు లో తిరిగి చెల్లింపులు బాగు న్నా సంఘాలకు ప్రతి సంవ త్సరం స్త్రీనిది వారు ప్రోత్సా హకాలు అందజేస్తారు. సంఘా లు, సమాఖ్యలు బలోపేతం కావడం మరియు తిరిగి చెల్లిం పుల కోసం కష్టపడ్డ వారికి కొంత పారితోషికం అందజేయ డం కోసం ఆ సంస్థ మద్దతుని స్తుంది. అది ఆసరాగా చేసుకొ న్నా కొంత మంది ఘనులు లక్షల్లో విత్ డ్రా చేసి వేళల్లో పంచేసుకున్నారు. ఈ విష యం ఎక్కడ బయట పడు తుందో అని బెంబేలెత్తి పోతు న్నారని సమాచారం . నిజం నిప్పులాంటిది ఎ రోజు అయి నా బయటకు రావాల్సిందే ... ఇట్టి విషయం పై నిజానిజాలు తేల్చేందుకు కమి టీలు వేసి జ రిగిన తప్పిదాన్ని మల్లి జరగ కుండా చూస్తారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇ దిలా ఉంటె మరికొంత అమా యక సంఘాలకు సంబందిం చిన నిధులు దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ చర్యల తో పాటు తిరిగి రికవరీ చేయా లనీ పలువురు డిమాండ్ చేస్తు న్నారు. జిల్లా యంత్రాంగం ఇ ట్టి విషయంలో ఎలాంటి నిర్ణ యం తీసుకోనుందో వేచి చూడాలి మరి.

**ఎటొచ్చి బద్నాం అయ్యేది అర్పిలే ...** మెప్మా లో ఎలాంటి అవినీతి జరిగినా ఉద్యోగులు సేఫ్ ... కొట్లలో జరిగిన లక్షల్లో జరిగిన బుక్ అయ్యేది అర్పి నే ఎందు కంటే అధికారులేవ్వరు జనాల జోలికి వెళ్లరు.. వెళ్ళేది అంతా అర్పిలే ఎదో చిన్న ఉద్యోగం. ఎంతో కొంత వస్తుందన్న కక్కు ర్తి తో పాపం అర్పిలు అటు జనం ముందు ఇటు అధికా రుల ముందు నోరు మూసుకు నే పరిస్థితి దాపురించింది. అస లు నిజాలు తెలిసిన చిలక ప లుకులు పలికే అర్పిలకు వం దనాలు చెప్పాల్సిందే .. ఏదైనా అయితే అడ్డంగా బుక్ కావడం మాత్రం ఖాయం .



**వార్తలు రాస్తే తిరగబడి పోలీ సులను సంప్రదిస్తున్న మెప్మా సిబ్బంది... ?** వాస్తవాలు బయటకి రావడం తో ఏమి చేయాలో తోచని సి బ్బంది వేలేకరి పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోం ది. గుమ్మడి కాయల దొంగా అంటే బుజాలు తడుముకు న్నట్టు అసలు తప్పే చేయని వారు రెచ్చిపోవాల్సిన అవస రం ఉండకపోవచ్చు. తప్పు చేసి నిజాలు రాసిన వారిని బె దిరించేలా ప్రవర్తించడం మంచి ది కాదని పలువురు అభిప్రా యపడుతున్నారు. తప్పుడు వార్త రాస్తే దానికి సవరణ పం పాలి లేదా మికున్నా ఆధారా లు చూపి ఇంకోసారి ఇలా చే యొద్దని చెప్పడం ఆనవాయి తి ... అంతే గాని రాసిన వారిని బెదిరించే సంస్కృతి కి వారసు లుగా మారుతున్న ఆదిలాబా ద్ మెప్మా సిబ్బంది తీరుపై ప లువురు ముక్కున వేలేసుకుం టున్నారు.

## విలువల విద్యతో.. విజేతలవుదాం

- -ప్రతి నిమిషం పనికి మొబైలా మోసాలు జాగ్రత్త
- -సైబర్ నేరగాళ్లు అవసరం ఆసరా ఆశ చూపి అప్పనంగా దోచేస్తారు
- -ర్యాగింగ్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- -మహిళల కోసమే అభయ
- -షీ టీమ్స్ అండగా ఉండగా
- -సంకల్పంతో చదివితే ఏదైనా సాధ్యమే
- -క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు
- -సెల్లు ఫోను పరిమితంతో ప్రయోజనం
- -అపరిమితంతో అనర్థం
- -ఆన్లైన్ మోసాలకు అధికంగా మోసపోతున్నది అక్షరాస్యులు
- -మూఢనమ్మకాలతో మనిషి మనుగడకు ముప్పు
- -మూఢనమ్మకాలకు చరమ గీతం పాడుదాం
- -బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. వెంకటేశ్వరరావు



**బోథ్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలపై,బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన ఆలోచనలు విలువల విద్యతో విజేతలుగా నిలువచ్చని సూచించారు. అలాగే నేటి ఆధునిక సాంకేతికతకు అలవాటు పడి అనేక మోసాలకు గురవుతున్నారని, వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి నిమిషం ప్రతి పనికి ప్రతి దానికి మొబైల్ ఫోన్ వాడకం వల్ల అనేక మోసాలు గురవుతున్నట్లు చెప్పారు. సైబర్ నేరగాళ్లు అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఆశ చూపి అప్పనంగా దోచేస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ర్యాగింగ్ మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. మహిళల కోసమే అభయ ఆప్ అభయంగా ఉంటుందని, ఎల్లవేళలా షీ టీమ్స్ అమ్మాయిలకు ఆడవారికి అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సంకల్పంతో చదివితే ఏదైనా సాధ్యమేనని, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఏదేమైనా సెల్ ఫోన్ను పరిమితంగా వాడితే ప్రయోజనమేనని అపరిమితంతో అనర్థాలు జరుగుతాయని తెలియజేశారు. మరీ ముఖ్యంగా ఆన్లైన్ మోసాలకు అత్యధికంగా మోసపోతున్నది అక్షరాస్యులేనని అందుకే అందరూ ఆలోచనతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్, ఎల్ ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం

### పాల్వాయి పురుషోత్తం రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు





**సిర్పూర్(టి)ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10 :** సిర్పూర్(టి)మండలం దుబ్బగూడ గ్రామంలో ప్రజాబంధు స్వర్గీయ శ్రీ పాల్వాయి పురుషోత్తం రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ మొదటి బంతి ఆడి ప్రారంభించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని,యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకుని, వ్యసనాలకు దూరంగా ఉండడంతో పాటు సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు చంకాపురే లావణ్య, ఒడ్డెటి నాని, కిరిమరే శ్యామ్ రావు, విలాస్, అశోక్ ఆర్య, దుర్గం ప్రశాంత్, యువ మోర్చ మండల అధ్యక్షులు సాయి భనార్కర్, నూలిగొండ రాజశేఖర్, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాకా వేంకటస్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజయవంతం





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** తాండూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాకా వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం రోజున ఫైనల్స్ నిర్వహించడం జరిగింది ఈ ఫైనాన్స్ లో 28 టీం లలో ఫైనల్ గా వచ్చిన ఫ్రెండ్స్ 11 విన్నర్ శివాజీ సీనియర్స్ రన్నర్ గా నిలిచారు వారికీ ముఖ్య అతిథిగా పాల్గొన్నా తాండూర్ మండల్ ప్రెసిడెంట్ ఈసా మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జుబైర్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీధర్ ముస్కా సాగర్ మాసడి తిరుపతి నల్లుల మహేష్ భాస్కర్ గౌడ్ ముద్దం శివప్రసాద్ సింగరావ్ రఘు పెద్దబోయిన రవి ముడిమాడుగుల సురేష్ నవీన్ గౌడ్ సార్ల రమేష్ జావీద్ యూత్ మండల్ ప్రధాన కార్యదర్శి అరుణ్ రవితేజ ముదం రఘు కోరాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్





**సైబర్ వారియర్ తో.... సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిథి, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి) :** సైబర్ నేరాల కట్టడిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ( టీఎస్‌సీఎస్‌బీ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి పేర్కొన్నారు. సోమవారం రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బంది కి పోలీసుస్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తును తీసుకోవాల్సిన చర్యలు పై క్రోసిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తూ సిపి గారు దిశా నిర్దేశం చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు. "సైబర్ వారియర్" అందుబాటులోకి వస్తారు. సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ( ఎన్ సీ ఆర్ పి)లో నేరాన్ని నివేదించడం, అనుమానిత ఐడెంటిఫైయర్‌లను విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహనా కల్పించడం జరిగిందని పోలీస్ స్టేషన్, టీఎస్‌సీఎస్‌బీ మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని సీపీ తెలిపారు. శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అన్నారు. సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ ను అందజేశారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, ఎన్సీఆర్పీ పోర్టల్లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిపై సైబర్ వారియర్స్ కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీపీ గారు సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్ మరియు సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## దర్గా భూముల కు ఈనెల 14న వేలంపాట

**సిర్పూర్(టి)ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:** సిర్పూర్ హజ్రత్ సయ్యద్ తాలిబ్ అలిషా దర్గాకు సంబంధించిన వ్యవసాయ భూములు గతంలో మాదిరిగానే వేలం వేస్తున్నట్టు దర్గా కమిటీ వారు. తెలుపుతూ ఈ సంవత్సర%శీ% కూడా అట్టి భూములను వేలం వేయనున్నట్లు తెలిపారు ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గం మరియూ సిర్పూర్ టి మండల కేంద్రంలో ఉన్న హజ్రత్ సయ్యద్ తాలిబ్ అలీ షా బాబా దర్గా కు చెందిన భూముల వివరాలు. (10 )ఎకరాల చేను మరియు సిర్పూర్ టి మండలం డోర్పల్లి గ్రామాలలో ఉన్న 2 ఎకరాల పొలానికి ఈ నెల 14-02-2025 శుక్రవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు సిర్పూర్ టీ లోని సయ్యద్ తాలిబ్ అలీ షా బాబా దర్గా వద్ద 2 సంవత్సరాలకు గాను వేలంపాట వేయనున్నట్లు దర్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ సాలెబిన్ సయిద్ గారు తెలిపారు.పూర్తి వివరాలకు ఈ నెంబర్ 9550572163 పై సంప్రదించగలరు.

# ఆదివాసులకు అండగా దుప్పట్ల పంపిణీ

**ఎమ్మెల్యే వంశీకృష్ణ, రంగినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు**
**జన్మదినోత్సవ సందర్భంగా దుప్పట్ల పంపిణీ**
**ఉల్లం గోండ్ల రాజు**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి ప్రతినిధి):** లింగాల మండలం లోని పాత రాయవరం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఏకలవ్య రాష్ట్ర గ్లోబల్ కమిటీ అధ్యక్షుడు ఉల్లం గోండ్ల రాజు జన్మదిన సందర్భంగా సోమవారం పాత రాయవరం గ్రామంలో మండల అధ్యక్షుడు కొత్త నాగేశ్వరరావు గ్రామ మాజీ సర్పంచ్ మల్లయ్య ధారారం మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీశైలం గ్రామ నాయకులతో కలిసి చెంచు ఆదివాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏకలవ్య రాష్ట్ర గ్లోబల్ ఫెడరేషన్ కమిటీ అధ్యక్షుడు ఉల్లం గొండ్ల రాజు మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాడిత, పీడిత పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకొని వెళ్తుందని రాజు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం చెంచు గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలను ఆదివాసులు చెంచు గిరిజనులు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి చెందుతారని ఈ సందర్భంగా రాజు వ్యాఖ్యానించారు. జన్మదిన సందర్భంగా లోతట్టు ప్రాంతంలో జీవిస్తున్న చెంచులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. లింగాల మండలంలో పేదలకు అండగా నిలుస్తూ, మండలంలో పలు సంక్షేమ కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టుతున్నట్టు రాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్ మల్లయ్య, ధారారం మాజీ సర్పంచ్ ఎం శ్రీశైలం, గ్రామ నాయకులు గిరిజనులు ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని ఓర్వ లేక ప్రతిపక్షాలు ఆరోపణలు





**స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై బురద చల్లే విధంగా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే వంశీకృష్ణ వ్యాఖ్యానించారు. సోమవారం ఉప్పునుంతల మండలం లోని మావిర్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీకి సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా ముల్గర గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యంలో అన్ని గ్రామాలు సర్వతాముఖి అభివృద్ధి చెందుతున్నాయి తద్వారా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ ప్రజలు అన్ని రకాల సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఎకరాకి 6000 చొప్పున ఈరోజు నుండి రెండు నుంచి మూడు ఎకరాల లోపు ఉన్నా రైతులందరికీ కూడా రైతు భరోసా జమ కావడం జరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓరవలేకనే ప్రతిపక్ష నాయకులు నిరాదరణమైన ఆరోపణలు ప్రభుత్వంపై చేయడం సమంజసం కాదని ఆయన హితబోధ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలన లో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నారు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనంత రాజిరెడ్డి పటేల్, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రతాపరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రామగిరి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం




**ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్ కర్నూల్ జిల్లా రఘుపతిపేట్ గ్రామంలోని రామగిరి టెంపుల్ వద్ద సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. రామగిరి ప్రజలు అర్చకులు స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆహ్వానం పలుకుతూ ,ఎమ్మెల్యే వంశీకృష్ణకు రామగిరి ఆలయం వద్ద శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ విశిష్టత గురించి ఎమ్మెల్యే వంశీకృష్ణకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ రామగిరి ఆలయానికి అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆయన వెంట అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ అంశంపై సమావేశం




**కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** భారతదేశంలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని రాయవరం గ్రామపంచాయతీ పరిధిలో పాత రాయవరం గ్రామంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలకు పెళ్లిళ్లు చేయరాదని. 21 సంవత్సరాలలోపు మగ పిల్లలకు వివాహాలు చేయరాదని కోరారు. బాల్య వివాహాలు చేస్తే వచ్చే నష్టాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంకొండ రాజు. రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య. శ్రీశైలం. సలేశ్వరం మల్లయ్య. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజశ్రీ గార్లపాడ్ ఈరన్న స్వామి ఆలయంలో లో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడులో ఉరుకుంద ఈరన్న స్వామి వారి సన్నిధిలో ఆలయ నిర్మాత ఉసేన్ స్వామి అధ్యక్షతన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణానికి ఉసేన్ స్వామి గ్రామ ప్రజలు వారి ఆహ్వానం మేరక ముఖ్యఅతిథిగా కేదీ నాథ్ కు చెందిన అఘోర శివ రుద్ర స్వామి నాగ సాధువులు హైందవ మతం గురించి సనాతన ధర్మం గురించి మాల యొక్క నియమ నిబంధనలు మన యొక్క సాంప్రదాయాలు సనాతన ధర్మాన్ని రక్షించడం కోసమే మనం ఎలాంటి కట్టుబాట్లు ఉండాలి అని అక్కడికి వచ్చిన భక్తులకు మాలాధారణ శివ స్వాములకు వివరించడం జరిగింది. అలాగే అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్టించిన తరువాత హిందువులలో భక్తిత్వం పెరిగిందని చాటిచెప్పారు. అదేవి ధంగా అఘోర స్వామి మన యొక్క భూములు మన యొక్క దేవాల యాలను పరిరక్షించుకోకపోతే మన సనాతన ధర్మం అంతరించిపోతుంది మన యొక్క భావితరాల వారికి ఎలాంటి ఆధారాలు లేకుండా పోతాయి కావున మన యొక్క ధర్మాన్ని మన యొక్క గుడిని బడిని మనమే రక్షించుకోవాలి మన ఇంటిని ఎలా కాపాడుతాము మన ధర్మాన్ని అలా కాపాడుకోవాలి అని తెలియజేశారు. అక్కడికి వచ్చిన భక్తాదులకు శివ స్వాములకు అన్న వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వచ్చిన అతిథులకు సన్మాన కార్యక్రమాలు ఉసేన్ స్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజశ్రీ గార్లపాడు ప్రజలు,వివిధ గ్రామాల నుండి మండలాల నుండి వచ్చిన భక్తాదులు,శివ స్వాములు,అన్నదాతలు సత్యనారాయణ, నరసింహారెడ్డి ,షేక్పల్లి నర్సింలు,సోమనాద్రి, అనేకమంది భక్తాదులు అక్కడికి పాల్గొని విజయవంతం చేసినందుకు గార్లపాడు ఈరన్న హుస్సేన్ అప్ప స్వామి వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభాకర్ కు ఘన నివాళి అర్పించిన ఆయా ప్రజా సంఘ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10:** గద్వాల కేంద్రంలో అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండలం యాక్తపూర్ గ్రామ వాసి తెలంగాణ ఉద్యమకారుడు ప్రభాకర్ కు 6వ వర్ధంతిని ఘనంగా నివాళి అర్పించిన ఆయా ప్రజా సంఘ నాయకులు అనంతరం వాళ్ళు మాట్లాడుతూ. .ప్రభాకర్ నిత్యంపేద ప్రజలకోసం పరితపించే నాయకుడు సమాజం కోసం పరితపించే నాయకుడు అకాల మరణంతో నడిగడ్డ ప్రజల కు తీరని లోటుగా,ముఖ్యంగా పేద ప్రజలకు.ఎంతో మంది నిరుపేదలకు,నిస్సహాయకు లకు, బడీ ఈడు పిల్లలకు నిత్యం సహాయం చేసేవాడు ప్రభకరన్న అండగా నిలేచే వారని అనేక ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిది,వామ పక్ష భావజాలం తోటి వారికి సహపడే గుణం ఆయన సొంతం అని అన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ ప్రజాసం ఘాలు ,అఖిల పక్ష నాయకులు,విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఫ్రేమ్ ఫోటో స్టూడియోను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎస్ శేఖర్



**గద్వాల ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలో నూతన ఫ్రేమ్ ఫోటో స్టూడియో ను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్ షాప్ యజమాని ప్రేమ్ కుమార్,రవి కు శుభాకాంక్షలు ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ శేఖర్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ వృత్తిలో ఓపికతో పని చేస్తూ ముందుకు నడుచుకోవాలని,బిజినెస్ లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందుకు వెళ్లాలని,అలాగే కష్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ కలిసికట్టుగా ముందుకు నడుచుకోవాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్ తో పాటు వేణుగోపాల్,నరేష్,వెంకటేష్,గౌస్,అంజి,ప్రశాంత్,సిద్దు దితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్లకు పని భద్రత కల్పించాలి: గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జమ్మి చెడు కార్తీక్



**గద్వాల ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు (అనుబంధం )ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ,మల్దకల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు 5వ,తేది లోపు కార్మికులకు జీతాలు చెలించాలి.జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ వర్కర్లకు ప్రతినెల 5వ,తారీఖు లోపు వేతనాలు ఇవ్వాలి.పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.గ్రామపంచాయతీ వర్కర్స్ ఎన్నో ఏళ్ల తరబడి ఎండనక,వాననక ఊరిని పరిశుభ్రంగా ఉంచుతూ జీతాలు ఇచ్చిన, ఇవ్వకపోయినా పస్తులు ఉంటూ ఊరి బాగోగుల కొరకై పాటుపడుతున్నటువంటి కార్మికుల జీతాలు నెల నెల ఇవ్వకపోవడం సిగ్గుచేటు.మల్దకల్ మండలంలో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీమేష్, ఆంజనేయులు,సవరన్న,మల్లెం దొడ్డి రాముడు,నర్సింహులు, రంగన్న,రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీలు, గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్గుదొడ్లు శుభ్రం చేసే మాన్యువల్ స్కావేంజర్లు ఎవరైనా ఉన్నారా అని ఈ .డి. ఎస్సి కార్పొరేషన్ అధికారిని వివరాలు కోరగా అలాంటి వారు ఇప్పుడు జిల్లాలో ఎవరూ లేరని నివేదిక ఇచ్చారు. మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా వర్తింపచేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష భీమా పాలసీలు తప్పనిసరిగా చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఈ. డి ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయిత రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి. :** రాయపర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఐత రాజు జన్మదినం సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, ఫిబ్రవరి 10,ప్రజా జ్యోతి.:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గ్రామ పెదలు గుడెల్లి వెంకన్న అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు.

**రాయపర్తి, ఫిబ్రవరి 10,ప్రజా జ్యోతి.:** పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమ వారం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెల్లి వెంకన్న అనారోగ్యంతో మరణించగావారి పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐ రెడ్డి ఎల్లారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ మాజీ సర్పంచ్ లేత ఆకుల సుమతి యాదవ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య ఉల్లెంగల నర్సయ్య,లేతకుల రత్నాకర్ రెడ్డి,ఉల్లెంగల యాదగిరి ఈదులకంటి మైపాల్ రెడ్డి పగిడిపల్లి భీమారెడ్డి పరుపాటి రాజు బచ్చలి యాకయ్య బుచ్చిరెడ్డి పరుపాటి యాకూబ్ రెడ్డి బొమ్మినేని గౌతమ్ రెడ్డి బోనాసి సతీష్ తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా టి.ఆర్.ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ బర్త్డే..

రైతు రక్షణ సమితి నేతకు శుభాకాంక్షల వెల్లువ..



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతురక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆయన పుట్టిన రోజు సందర్భంగా నేతలు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషుల నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. భవిష్యత్తులో రైతు సంఘం నేతగా, నాయకుడిగా హింగె భాస్కర్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన శ్రేయోభిలాషులు అందరూ ఆకాంక్షించారు. కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్, ఆరె సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న ..హింగె భాస్కర్కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. హుజూరాబాద్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ జి .. భాస్కర్కు ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీతో పాటు సంఘం నేతలు జెండా రాజేశ్ తదితరులు భాస్కర్కు బర్త్ డే విషెస్ చెప్పారు. రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్‌రావు వరికెలతో పాటు ఎల్కతుర్తి మండల సంఘం నాయకులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు, రైతులు సైతం హింగె భాస్కర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలిపారు. రైతుల పక్షాన వారి సమస్యల పరిష్కారానికి తన వంతుగా పోరాటం చేస్తున్న భాస్కర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా వర్ధిల్లాలని దీవెనలు అందజేశారు.

## దామెర ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన గజ్జెల విమల..



**దామెర, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**దామెర నూతన ఎంపిడిఓ గా గజ్జెల విమల బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సోమవారం పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ ఆధ్వర్యంలో ఎంపిడీవో ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు అందచేశారు. ఎంపిడీవో గజ్జెల విమల ప్రస్తుతం వేలేరు మండల ఎంపివో గా ఉన్నారు. కాగా ఎంపిడీవో గా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఫోరం రాష్ట్ర ఈసి మెంబర్ అర్షం శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రటరీ శివ శంకర్, ఉపాధ్యక్షులు మనోహర్, డివిజన్ అధ్యక్షులు వేణు మాధవ్, కార్యదర్శులు సందీప్, సిరివెన్నెల, రజిత, కవిత, పద్మ, సుకన్య, రామ్మూర్తి, మనిదీప్ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల వేళ బి.ఆర్.ఎస్ పార్టీకి ఎర్రబెల్లికి గట్టి షాక్.







**పాలకుర్తి నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది.**

**ఎర్రబెల్లికి దెబ్బ మీద దెబ్బ. నిన్న జడ్పీ కో అప్షన్ సభ్యులు ఎండి మాదర్..నేడు జిల్లా నాయకులు బిల్లా సుదీర్.**

**అనుచరుల పార్టీ మార్పుపై అయోమయంలో ఎర్రబెల్లి.**

**రాయపర్తి ,ఫిబ్రవరి 10 ,ప్రజా జ్యోతి.:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడు, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ చేరిక గాంధీభవన్లో మాజీ పార్లమెంట్ సభ్యులు టి .పీ.సీ.సీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో సోమవారం జరిగింది జరిగింది.టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు .ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి బిల్లా సుధీర్ రెడ్డికి , రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావుకుకాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతి కి మారుపేరుగా నిలిచిందని, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, నమ్మిన నాయకులను వెనుక నుండి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ కోసం కష్టపడతానని అన్నారు.ఈ సందర్భంగా టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్ మాట్ల

# వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో6 మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ,సర్పంచ్ స్థానాలన్నీ మనమే గెలుస్తున్నం.

**రాయపర్తి, ఫిబ్రవరి 10,ప్రజా జ్యోతి.:** రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న...రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అబద్ధాలతోనే కాలం వెలదీస్తుంది అన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలు ఆరు మండలాల్లో మన పార్టీ గెలవబోతున్నది తెలిపారు.ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డులు ఎటు పోయినాయి అని ప్రశ్నించారు. ఇప్పటికేస్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామ సభలు పెట్టి గ్రామాల్లో అలుజడలు సృష్టిస్తున్నారు..ఇన్ని రోజులు చేసినా సర్వేలు ఉత్తవేన ఇదేనా ప్రజాపాలన అని ఎద్దేవ చేశారు.ఇప్పుడు స్థానిక ఎలక్షన్లు ఉన్నాయని లీడర్ లకు గాలం వేసి జాయినింగ్



చేస్తున్నారు.పోయేది బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసే వ్యక్తులే తప్ప అసలు అయిన కార్యకర్తలు ఎవలు పోవట్లేదు...ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేనున్నా మన పార్టీ ఉంది. ఇలాంటి బ్రోకర్ గాళ్లను పోయినంతమాత్రాన మనకు పోయేది ఏమీ లేదు.ఇలాంటి బ్రోకర్ గాళ్ళు చేయబట్టి కిందిస్థాయి కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు.



ఈ మండలంలో ఇలాంటి బ్రోకర్ పోవడం వల్ల ఇంకా నికార్సయిన కార్యకర్తలు అనేకమంది కార్యకర్తలు ముందుకు వస్తున్నారు...ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి పల్లా సుందర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన ఎనుమాముల మార్కెట్







**మార్కెట్టుకు పోటేత్తిన మిర్చి**

**రెండు రోజుల సెలవు తో అధికంగా తరలిన మిర్చి**

**గిట్టుబాటు ధర కోసం రైతుల ఆర్భటం**

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**వరంగల్ ఏనుమాముల మార్కెట్ ఎరుపెక్కింది. ఏసియా లోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ కావటంతో పెద్ద మొత్తంలో రైతులు పండించిన పంటలు మార్కెట్టుకు తరులుతున్నాయి. రెండు రోజుల సెలవు అనంతరం సోమవారం మార్కెట్ కు ఎర్ర బంగారం ( మిర్చి ) తో పోటెత్తింది. సుమారుగా 45000 వేల మిర్చి బస్తాలను రైతులు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చింది. అప్పులు చేసి, కష్టపడి మిర్చి పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. పసుపు బోర్డు తరహాలోనే ప్రత్యేక మిర్చి బోర్డును ఏర్పాటు చేస్తే రైతులకు మద్దతు ధర దక్కే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది మిర్చి కి పెట్టుబడులు బాగా పెరిగి పోగా.. దిగుబడులు తగ్గాయి. బహిరంగ మార్కెట్ లో పంటకు ధర పెట్టకుండా రైతులను వ్యాపారులు మోసం చేస్తున్నారు. కేంద్రం కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేసి మార్క్ ఫెడ్, నాఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేయాలి. లాట్లకు మాత్రమే పెడుతున్నారు. సగటు ధరరూ.12 వేల కంటే తక్కువగానే నమోదవుతోంది. రైతుల అవ సరాల దృష్ట్యా రూ.10 వేలకు అమ్ముకుంటున్నారు. కొన్నేండ్ల కింద ఖమ్మం జిల్లాలో 1.35 లక్షల ఎకరా ల్లో మిర్చి సాగు అయ్యేంది. ఈ ఏడాది దాదాపు 90 వేల ఎకరాల్లోనే పంట వేశారు. సీజన్ ప్రారంభంలో ఎక్కువగా కురిసిన వర్షాలతో తోటలు దెబ్బతిన్నా యి. ఒకటికి రెండు సార్లు మొక్కలు నాటుకోవాల్సి రావడంతో, పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయి. ఎరువులు, పురుగు మందులకు ఒక్కో రైతు రూ.ల క్షల్లో ఖర్చు పెట్టారు. ఇంత చేసినా దిగుబడి మాత్రం అంతంతమాత్రమే వచ్చింది. ఎకరానికి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే మిర్చి తోటలు, ఈ ఏడాది 15 క్వింటాళ్లు కూడా రాలేదు. దీంతో దిగుబడి లేకపోవ డంతో రైతుకు కన్నీళ్లేదిక్కయ్యాయి.


**వాణిజ్య పంట అయినా బోర్డు లేకపోగా ..** వాణిజ్య పంటలైన పొగాకు కు టొబాకో బోర్డు ఉంది. ఆయిల్ పామ్ ధర పతనం కాకుండా, రైతులను ప్రోత్సహించడాన్ని ఆయిల్ ఫెడ్ పర్యవేక్షణ చేస్తుంది. పత్తిని కొనుగోలు చేసేందుకు కాటన్ కార్పోర్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఉన్నట్టే. మిర్చికి కూడా ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. మార్క్ ఫెడ్ ద్వారా కందులు, మొక్కజొన్నలు, పెసల పంటలను కొంటున్నట్టు గానే కూడా మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని పేర్కొంటున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఫిబ్రవరి-10(ప్రజాజ్యోతి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ కి చెందిన చిట్టి వీరాసేన రెడ్డి తల్లి చిట్టి అన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు,డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రోజు మాణింద్ర నాథ్, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "లంబాడా బాషా లిపి'..ని అన్ని రాష్ట్రాలలోవాడకంలోకి తేవాలి..!




**-బాషా లిపి రైటర్ ధరవత్ సాంబయ్య**

**సంగెం,(ప్రజాజ్యోతి):** భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో లంబాడ బాషా లిపి ని అన్ని రాష్ట్రాలలో వాడకంలోకి తేవాలని చింతలపల్లి గ్రామానికి చెందిన బాషా లిపి రైటర్ ధరావత్ సాంబయ్య అన్నారు.సోమవారం రోజున సాంబయ్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ..లంబాడా సోదరిసోదరమణులు మన బాషా లిపిని వాడుకొని ప్రపంచ వ్యాప్తంగా వాడకంలోకి తేవాలని కోరారు

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. సోమవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలియా గారి తండ్రి చనిపోయిన విషయం తెలుసుకున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాళులు అర్పించినారు. నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. గత పది రోజుల క్రితం సారలమ్మ జాతర పూజారి తండ్రి చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఎమ్మెల్యే తో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, జాతర చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాజు, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలువాల రవి, ముద్దం కృష్ణ, ధర్మేందర్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన 'స్థానిక' సందడి




**నిడమనూరు,ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** తెలంగాణలోని పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. స్థానిక ఎన్నికల కోసం ఇంకా నోటిఫికేషన్ విడుదల కాకపోయినా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం చకచకా చేస్తోంది. మరో పక్క రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల్లో సత్తా చాటేందుకు సమాయత్తమవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీలను స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి సత్తా చాటాలని చూస్తోంది. టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. పీసీసీ చీఫ్ బాధ్యతల అనంతరం మొదటి ఎన్నికలు కావడంతో ఆయనతో పాటు సీఎం రేవంత్, తదితర మంత్రులు, ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు సవాల్ స్వీకరిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు సైతం స్థానిక పోరులో ఎలాగైనా అధికార పార్టీని చిత్తు చేస్తూ, గ్రామాల్లో ఆయా పార్టీల జెండాలను ఎగిరేసేందుకు తగ్గట్టుగానే పన్నాగాలు పన్నుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నాయకత్వంపై దృష్టి సారించారు.

**-అభ్యర్థుల కోసం అన్వేషణ....** గ్రామ స్థాయిలో ఆర్థికంగా, సామాజికంగా బలమైన నాయకుడు ఎవరనే విషయంలో సర్వే కూడా చేయిస్తున్నారు. బలమైన నాయకుడు, ప్రజాదరణతోపాటు ఆర్థికంగా బలమైన నేత ఏ పార్టీలో ఉన్నా ఫర్వాలే దనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నారు.గెలుపు గుర్రమని భావిస్తే చాలు వారిని తమ వైపు లాక్కోవాలనే ఆలోచనతో పావులు కదుపుతున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పరిస్థితి కొంత దయనీయంగా ఉన్నా తమ పార్టీ నుంచి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చే రుతున్న వారిని అడ్డుకునే ప్రయత్నంలో విఫ లమవుతోంది. పార్టీ మారకుండా అడ్డుకునే స్థోమత లేక చేతులెత్తేస్తోంది. అధికారంలో లేని పార్టీలో ఉంటే ఐదేళ్ల పాటు ఏం చేయలే మని, పదేళ్లు వెనకబడిపోతామనే భావనతో సాధారణ కార్యకర్త కూడా ఆలోచిస్తున్నాడు. రాష్ట్రంలో అధికారంలో లేని పార్టీతో ఇంకా కొనసాగితే స్థానిక ఎన్నికల అవకాశాన్ని చేజార్చుకున్నట్లే అవుతుందనే భావనతో ఆశావహులున్నారు. ఇంకా బీఆర్ఎస్ లోనే కొనసాగితే గ్రామస్థాయిలో అధికారం దక్కకుండా పోతుందనే భావనతో పార్టీలు మారేందుకు జంప్ జిలానీలు ఆలోచిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో చేరితే అవకాశం దక్కితే పోటీ చేయవచ్చని అదృష్టం బాగుంటే ఎన్నికల్లో గెలవొచ్చని, గెలిస్తే ఐదేళ్ల పాటు అధికారానికి అధికారం,సంపాదనకు సంపాదన అనే తరహా ఆలోచనలు చేస్తున్నారు. ఒకవేళ పోటీ చేసే అవకాశం రాకపోయినా పోటీ చేసి గెలవకపోయినా పార్టీలో అభివృద్ధి పనుల కాంట్రాక్టులు, అధికార పార్టీని అడ్డం పెట్టుకుని ఇసుక దందాలు, పైరవీలు,సెటిల్మెంట్లు వంటి అన్నీ చేయవచ్చనే ఆలోచన చేస్తున్నారు. అందుకే చాలా మంది అధికార పార్టీవైపు అడుగులేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ముందు ఆచి తూచి చేర్చుకోవాలని ఉమ్మడి జిల్లా నాయకత్వం అధిష్టానానికి సూచిస్తోంది. స్థానిక ఎన్నికల సమయంలో కొత్తగా చేరిన వారితో అప్పటికే పార్టీలో ఉన్న పాత కేడర్ తో పడకపోతే లాభం కన్నా నష్టమే ఎక్కువగా ఉంటుందన్న అభిప్రాయాన్ని జిల్లా నాయకత్వం అధిష్టానానికి నివేదిస్తుంది. ఈ సమస్యలన్నీ అధిగమించి ముందుకెళ్లాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీదూకుడుగా ముందుకెళ్లోంది. స్థానిక ఎన్నికల్లో గతంలో పోటీ ద్విముఖంగా ఉండేది. కానీ,ఇప్పుడున్న పరిస్థితుల్లో మూడు పార్టీలు బలంగానే ఉన్నాయి. దీంతో పోటీ అనేక చోట్లా త్రిముఖంగా జరిగే అవకాశాలున్నాయని రాజకీయానుభవం ఉన్న సీనియర్లు చెబుతున్నారు. త్రిముఖంలో గెలుపు అవకాశాలు కూడా అధికార పార్టీకే ఉంటాయని చెబుతున్నారు. అందుకే ఆశావహులంతా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపు తున్నారని తెలుస్తోంది. రాజకీయ వలసలు ఎక్కువగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కే ఉంటాయని, హిందూ ధర్మం సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న బీజేపీ నుంచి వలసలు చాలా తక్కువగానే ఉంటాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానికంలో పోటీ చేస్తే ప్రభుత్వ వ్యవస్థలన్నీ సహకరిస్తాయనే నమ్మకం కూడా ఆశావహులకు ఉంది. ఎందుకంటే ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ఆశావహులు ప్రతి ఎన్నికలో ప్రత్యక్షంగా చూసిన సందర్భాలున్నాయి. ఆ అనుభవాన్ని బట్టి వ్యవస్థల సహకారంపై కూడా నమ్మకం పెట్టుకుంటున్నారు.

# సూర్యాపేట గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ







**కోదాడ టౌన్, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో మండవ ఉపేందర్ గౌడ్ నివాసంలో సూర్యాపేట గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.కోదాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు మండవ ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా , డివిజన్ నాయకుల సమక్షంలో నిర్వహించారు.కుల వృత్తుల్లో గౌడ వృత్తి చాలా ప్రమాదకరమైందని ప్రభుత్వం వారు ఆకస్మిక ప్రమాదాలకు వెంటనే ఎక్స్గ్రేషియా అందించాలని, అలాగే ఆర్థికంగా వెనుకబడిన గౌడులను బిసి ఎ లో చేర్చాలని దీన్ని ఒక ఉద్యమంగా తీసుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. గౌడ ఉద్యోగులమైన మనం గౌడ సమాజానికి సేవ చేయాలని, రాబోయే తరాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. బీసీ కులంలో ఎక్కువ కులాలు ఉండడం వలన గౌడ కులస్తులకు సరియైన న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న సొసైటీ అధ్యక్షుడు పులుసు సాయిబాబా గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలుగూరి కిరణ్ గౌడ్, కోదాడ డివిజన్ గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ గోవర్ధన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట డివిజన్ నాయకులు సురభి శ్రీధర్ గౌడ్, అల్లాడి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కొండా వెంకయ్య గౌడ్ ,బెల్లంకొండ సత్యనారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శులు కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, బాలేబోయిన వీరయ్య గౌడ్, మట్టపల్లి మహేష్ గౌడ్ కోదాడ డివిజన్ అసోసియేట్ అధ్యక్షుడు బండి సైదులు గౌడ్, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గండు నాగయ్య గౌడ్, డివిజన్ కార్యదర్శులు నారగోని సునీత గౌడ్, బత్తిని గోపి గౌడ్, డివిజన్ గౌడ ఉద్యోగస్తులు గుండు నాగరాజు గౌడ్ , రాంపల్లి జైపాల్ గౌడ్ , నాగమణి గౌడ్ , నేరెళ్ల మాధవి గౌడ్ , బొడ్డు శ్రీనివాస్ గౌడ్ , అలవాల శాంత కుమార్ గౌడ్, మొక్క రంగయ్య గౌడ్, చెనగాని రవి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా థర్డ్ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2025 బ్యాట్మెంటన్ కేటగిరిలో కంశ్య పథకాన్ని సాధించిన చిలుకూరు గ్రామస్తుడు అమరగాని రాంబాబు గౌడ్ , విద్యుత్ విభాగంలో అవార్డులు పొందిన గుడిపూడి శ్రీనివాస్ గౌడ్, మేకపోతుల రమేష్ గౌడ్, పాడిసెట్టి శ్రీనివాస్ గౌడ్ లను జిల్లా, డివిజన్ గౌడ ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు.

## కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కోదాడ కొపాఖాన్ క్లబ్ విద్యార్థుల ప్రతిభ



**పలువురికి బంగారు సిల్వర్ మెడల్స్**

**కోదాడ రూరల్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ) :** వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన తొమ్మిదవ జాతీయ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కోదాడలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన కోపో ఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించినట్లు కోచ్ మాధవి లత సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. విజేతలకు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ రచ్చ శ్రీని బాబు బహుమతులు అందజేశారు అని తెలిపారు. కాగా విజేతల్లో అండర్ సెవెన్ లో తుహీన గోల్డ్ మెడల్, అండర్ 8లో శాన్విత గోల్డ్ మెడల్, అండర్ 10 లో ఆరాధ్య గోల్డ్ మెడల్ అండర్ 13 లో తెర్థ గోల్డ్ మెడల్ బాలుర విభాగంలో అండర్ 9లో నాగరుద్ధ గోల్డ్ మెడల్ అండర్ 6 లో మీరా సిల్వర్ మెడల్, అండర్ 9 లో శ్రీ యాన్ సిల్వర్ మెడల్ అండర్ 15 లో సింధ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నట్లు ఆమె తెలిపారు సందర్భంగా కోదాడ కోపోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు జాతీయస్థాయిలో పతకాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలతో పాటు కోచ్ మాధవి లతను అభినందించారు

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే: రవీంద్ర కుమార్ నాయక్

**చింతపల్లి ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)**చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామానికి చెందిన గ్యార అమరేందర్ రవీల దంపతుల చిన్నారులు అక్షిత, అక్షర, సాత్విక్ ల నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమం మండల కేంద్రంలోని కె.ఎస్.వి గార్డెన్ లో జరిగింది.దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ హాజరై అమరేందర్ కుటుంబ సభ్యులను ఆశీర్వధించారు.చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఉజ్జిని కిషన్ రావు, ఉజ్జిని కొండల్ రావు, పార్టీ నాయకులు పూల వెంకటయ్య,పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎ గ్రూప్ నుండి అభివృద్ధి చెందిన కులాలను వెంటనే తొలగించాలి

**నకిరేకల్ ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** ఎస్సీ వర్గీకరణ లో భాగంగా ఏ గ్రూప్ లో చేర్చబడిన అభివృద్ధి చెందిన కులాలను వెంటనే తొలగించాలని బేడ బుడిగ జంగం రాష్ట్ర నాయకులు పర్వతం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం నకిరేకల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పర్వతం ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 4 తేదిన తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించడం సంతోషకరమని అయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాకారమయ్యేందుకు 30 ఏళ్లుగా పోరాడిన మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఏ గ్రూప్ లో అత్యంత వెనకబడిన కులాల తో పాటు, అభివృద్ధి చెందిన మాల ఉప కులాలను చేర్చడం చాలా దారుణమని అయన అన్నారు. ఎస్సీ ఏ గ్రూపులో చేర్చిన కులాలు విద్యా వైద్య పరంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర అణచివేతకు గురై అత్యంత వెనుకబడినవి కావున ఏ గ్రూప్ కి రిజర్వేషన్ ను 3 శాతానికి పెంచాలని అన్నారు.ఇప్పటికీ పరీక్షలు జరిగి ఫలితాలు ఇవ్వాల్సినటువంటి గ్రూప్ 1,2 నియామకాలలో ఎస్సీ వర్గీకరణ అమలుచేసి ఫలితాలు ప్రకటించాలని,రాబోయే ఉద్యోగాల నోటిఫికేషన్లలో రోస్టర్ విధానాన్ని మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.ఎస్సీ ఏ గ్రూప్ కి 1000 కోట్ల తో ప్రత్యేకమైన ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి బేడ బుడగ జంగం వ్యక్తిని కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని అన్నారు.ఎస్సీ ఏ గ్రూపులో ఉన్నటువంటి ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల సాగు ఇవ్వాలని,ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వ పథకాలలో బేడ బుడగ జంగం కులానికి



మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఉద్యోగాల భర్తీలో ప్రిఫరెన్సిఎల్ ప్రయారిటీ విధానాన్ని తొలగించాలని అన్నారు. మ్యానిపేస్టో లో ప్రకటించిన విదంగానే అంబేద్కర్ అభయ హస్తం పథకం క్రింద ప్రతి కుటుంబానికి 20 లక్షలతో స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం జరిగే విధంగా చేయాలని అన్నారు.లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు,ధర్నా కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేడ బుడిగ జంగం నాయకులు చెలిమెండ్ల పద్మయ్య, శిరిశాల స్వామి,బాణాల వెంకన్న, కడమంచి వెంకటయ్య, నిడిగొండ రామచంద్రు, వానరాశి నారాయణ, వానరాశి వెంకన్న, వానరాశి బొందయ్య, వేముల బుచ్చయ్య, వేముల ఆంజనేయులు, వేముల యాదగిరి, కళ్లెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షణ అవగాహన ర్యాలీ

**విద్యార్థి దశ నుండే పర్యావరణం, వాతావరణం పట్ల అవగాహన పెంచుకోవాలి**

**కోదాడ మండలం విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి):** విద్యార్థి దశ నుండే పర్యావరణం, వాతావరణం పట్ల అవగాహన పెంచుకోవాలి కోదాడ మండలం విద్యాధికారి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.సలీం షరీఫ్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణం, వాతావరణం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. ఎన్జిఎస్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ( జాతీయ ఆకుపచ్చ సైనిక దళం) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణం వాతావరణం విషయాలపట్ల అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో ఎన్ జి ఎస్ కార్యక్రమం క్రింద సూర్యాపేట జిల్లాలో బాయ్స్ హై స్కూల్ కోదాడ తో పాటు, మొత్తం 13 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని




తెలిపారు. ఎంపిక చేయబడిన పాఠశాలలలో పచ్చదనం, పరిశుభ్రత, కిచెన్ గార్డెన్ ఏర్పాటు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, కనకమ్మ, ముక్తార్ , వీర బ్రహ్మచారి, అశోక్ గౌడ్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగమంతుల స్వామి జాతర వాల్ పోస్టర్ల విడుదల




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10,( ప్రజాజ్యోతి ):** తెలంగాణలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతర వాల్ పోస్టర్లను యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ పట్టణం బీసీ భవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా లింగమంతుల స్వామి పెద్దగట్టు చైర్మన్, పోలేబోయిన నర్సయ్య యాదవ్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి, బీసీ జేఏసీ కోకన్వీనర్ చేగొండి మురళి యాదవ్,గౌరవ సలహాదారు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,బిజెపి నాయకులు బంటు సైదులు , పబ్బతి కోటయ్య, తెలంగాణ యాదవ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు అంజి యాదవ్, యాదవ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**గరిడేపల్లి,ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి):**మండల కేంద్రమైన గరిడేపల్లిలో శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి 21 వ వార్షికోత్సవ సందర్భంగా తెల్లవారుజాము నుండి సుప్రభాతం పంచామృతాభిషేకం,నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం, సహస్రనామార్చన శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి శాంతి కల్యాణాన్ని ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శనం శ్రీనివాసచార్యులు,బదరీ శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.మేళ తాళాలతో స్వామివారికి అమ్మవారికి జరిగిన ఎదుర్కొల్ల ఉత్సవంలో గ్రామంలోని పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ సుజాత దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క - సారలమ్మ దేవస్థానం చిన్న మేడారం నూతన ట్రస్ట్ కమిటీ ఎన్నిక,

**రాజపేట, ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి)** బూర్గుపల్లి- కుర్రారం పరిధిలో నిర్వహించే శ్రీ సమ్మక్క - సారలమ్మ దేవస్థానం చిన్న మేడారం నూతన ట్రస్ట్ కమిటీ ని వచ్చే జాతర నిర్వహణకు నలుగురు నిర్వాహకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . సభ్యులు గా

1. చింతల అంజయ్య
2. చింతల సంపత్
3. చింతల సత్తయ్య
4. చింతల చిన్న నర్సయ్యలను ఎన్నుకున్నారు .

## నూతన లస్సి ఫ్రాంచైసీ ప్రారంభం.

**ప్రారంభించిన 44 వ వార్డు మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్.**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**సూర్యాపేట మున్సిపాలిటీ 44 వ వార్డు ఎం జి రోడ్ లో ఐసిఐసిఐ బ్యాంకు ఎదురుగా లస్సి షాప్ ఫ్రాంచైసీ ని మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఆరోగ్య కరమైన,తాజా పానీయాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు.అంతే కాకుండా ఈ లస్సి షాప్ లో స్వీట్ లస్సి,సాల్టెడ్ లస్సి,లస్సి విత్ ఐస్క్రీం,అన్ని రకాల ఫ్రూట్ జ్యూస్లు,అన్ని రకాల ఐస్ క్రీమ్ లు లభిస్తాయని నిర్వాహకులు రమేష్ తెలిపారు.ఇట్టి అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలోలక్ష్మన్,నాగరాజు,దయాకర్,వెంకటేష్,ఏడుకొండలు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు..

## మన అమ్మకు మనసారే మనసారా కార్యక్రమం



**నకిరేకల్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషనల్ నకిరేకల్ మండలం గ్రూప్ 6 ఆధ్వర్యంలో సోమవారం కరంకోటి రమ నర్సింగ్ ఇంటి నుండి ఒడిబియ్యం గీతా మందిరం లక్ష్మీదేవి అమ్మవారి కి సమర్పించి మన అమ్మ కు మనసారే మనసారా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనుకదుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ, కమిటి సభ్యులు రావిరాల కవిత, వెంకటలక్ష్మి, కాసర్ల లక్ష్మి, రజిత,సరిత, ధనమ్మ రమా , మొదలగు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రయోగ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఐఈవో



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తనిఖీ చేశారు. సోమవారం ప్రయోగ పరీక్షలు జరుగుతున్న ఇందల్వాయి మోడల్ జూనియర్ కళాశాల,వెక్టార్ జూనియర్ కళాశాల,ఎస్సార్ జూనియర్ కళాశాల,ధర్మారంలోని సాంఘిక సంక్షేమ కళాశాల,నారాయణ జూనియర్ కళాశాలలను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. అనంతరం డిఐఈవో రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం లో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించారు. కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. లైవ్ కెమెరాల ద్వారా హైదరాబాద్ లో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య,రజియుద్దిన్ అస్లామ్,కనకమహాలక్ష్మి,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 10 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి పరిశీలించి సమీక్షించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షీటీం కానిస్టేబుల్ శ్రీనివాస్ అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొల్లారంలో షీటీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఫోన్ నందు టి -సేఫ్ ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఇది మహిళలకు చాలా అత్యవసరమైనది అని విద్యార్థులు సైబర్ నేరాలు,మద్యపానం,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నారని బ్యాంక్ ఖాతా,పాన్ కార్డ్,ఆధార్ కార్డు,పెన్షనుకు సెల్ నంబర్ అవసరంగా మారిందన్నారు.దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలకు ఏదో ఒక ఆశ చూపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలన్నారు.సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే చేసే రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురైతే 100,181,1098 నెంబర్ లను మహిళల సంప్రదిస్తే వెంటనే వారి ఇబ్బందులు తొలగించడానికి పోలీసులు కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు శ్రీనివాస్ మరియు సుప్రజ,విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష కు పాల్పడ్డ నిందితున్ని 24 గంటల్లో రిమాండ్ చేయాలి

**- అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి**

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య**




**తాడ్వాయి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** కుల వివక్ష చూపి ఆలయం నుండి గెంటివేసిన నిందితున్ని 24 గంటల్లోగా అరెస్టు చేయాలని తాసిల్దార్ రహీముద్దీన్ ను ఆదేశించారు .ఈనెల నాలుగున జరిగిన మల్లికార్జున స్వామి ఉత్సవాలో పాల్గొని ఆలయంలో భజన చేపడుతున్న కూరల రమేష్ ను అగ్గి లాంటి దేవుడు మీరు ఇక్కడ ఉండకూడదు అంటూ వివక్షకు పాల్పడ్డ చిన్న గొల్ల సాయిలు ను తక్షణమే అరెస్టు చేయాలని అన్నారు. ఈ సంఘటన తో రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కి పడ్డదని ,మండలంలోని గ్రామాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కావద్దని కుల వివక్షత పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు .గత సంవత్సరం మండల కేంద్రంలో కులాంతర వివాహం చేసుకున్న దంపతుల కు కుల బహిష్కరణ చేశారని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనల కు పునరావృతం కావద్దని, దుర్మార్గమైన చర్య అంటూ వారికి బుద్ధి ప్రసాదించాలని మల్లికార్జున ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలో అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం లేదని దళిత సంఘాల నాయకులు రాష్ట్ర చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు .అధికంగా కులాంతర వివాహాలు జరుగుతున్నప్పటికీ వివక్షత కు పాల్పడం హేయమైన చర్యని సూచించారు .అన్ని కులాల యువతి యువకులు సోదర భావంతో మెలగాలని కుల వివక్షకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు. అనంతరం బిసి, ఎస్, ఎస్టి సంఘాల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం దళిత నాయకులు చైర్మన్ కు సన్మానం చేపట్టారు .రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు, సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో రహీముద్దీన్ దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఎగిరిన కాషాయం గల్లీలో ఎగిరేవరకు విశ్రమించవద్దు







**. . . అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గ్రాడ్యుయేట్,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ సోమవారం భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఢిల్లీలో ఎగిరిన కాషాయ జెండా గల్లీలో ఎగిరేవరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచాయన్నారు గత ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తాం అంటే కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ కొత్తగా వేసిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వం 3 వేల నిరుద్యోగ భృతి అంటే కాంగ్రెస్ 4 వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాయన్నారు.హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం అయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు. 317 జీవో,ప్రమోషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డిని,టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజారిటీతో గెలిపించే దిశగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,ఇందూరు బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కొండా ఆశన్న, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

**. . . అదనపు డీసీపీ బస్వారెడ్డి**





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పిల్లలకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలతో పరిపూర్ణత సాధిస్తారని అదనపు డీసీపీ బస్వారెడ్డి అన్నారు. శివాని నాట్యాలయం 20 వార్షికోత్సవ వేడుకలు డ్యాన్స్ ఫెస్టివల్ పురస్కరించుకుని ఆదివారం జరిగిన కార్యక్రమానికి డీసీపీ బస్వారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెస్టివల్ కార్యక్రమాన్ని చూస్తే కన్నుల పండుగగా ఉందన్నారు. ప్రస్తుతం కళలు అంతరించిపోతున్నసమయంలో చిన్నారులకు నాట్యం, భరతనాట్యం, కూచిపూడి లాంటివి శిక్షణ ఇస్తున్న శివాని నాట్యాలయం నిర్వాహకులు నవనీతకు, చిన్నారులకు ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నారులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారిని ఉన్నత శిఖరాల్లో నిలబెట్టాలన్నారు. చిన్నపిల్లలు మొక్క లాంటివారని ఎలా పెంచితే అలా పెరుగుతారని అన్నారు. పిల్లలను చిన్నప్పుడు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలకు ప్రోత్సహిస్తే వారు మానసికంగా అభివృద్ధి చెందుతారన్నారు. మరో అతిథి విజయానంద్ మాట్లాడుతూ ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన శివాని నాట్యమండలి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు నాట్యం నేర్పడంతో వారి తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లిబర్టి పాఠశాల చైర్మన్ గోవర్ధన్, జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ విజయానంద్, ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ లావణ్య తదితరులున్నారు.

## శ్రీ కోదండ రామ ఆలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు.





**ప్రజా జ్యోతి ప్రతినిధి బీర్కూర్, ఫిబ్రవరి 10 . :** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ ఆలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా, అలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో పూజ చేయడానికి భక్తులకు ఇబ్బంది కరంగా ఉండేదని ప్రస్తుతం భక్తులు విరాళాలతో మరియు దేవాదాయ శాఖ, ద్వారా పోచారం శ్రీనివాస్ రెడ్డి చొరవతో, ఆలయం అపురూప సుందరంగా తీర్చి దిద్దామని, భక్తులకు కోరుకున్న కోరికలు కొంగుబంగారంగా శ్రీరామ ఆలయం విరజిల్లుతుందని కొనియాడారు .అదేవిధంగా గురువారం పల్లకి సేవ, శనివారం హనుమాన్ చాలీసా పారాయణం ఉంటు ందని,రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో అభిషేకము పూర్ణహుతి హెూమం పుణ్యవచనం , పుష్ప మంత్రం, నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రైతుల పంట పొలాలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్.



**ప్రజా జ్యోతి ప్రతినిధి, ఫిబ్రవరి 10, బీ ర్కూరు.:** కామారెడ్డి జిల్లా, బీర్కూరు మండలములోని ,జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఏడీఏ అరుణ, ఎంఏవో కార్తీక్, ఏఈవోలు, రైతులతో కలిసి దామరంచ, రైతునగర్, కొల్లూరు శివారులో వరి పొలాలను సందర్శించి సాగునీటికి సంబంధించిన రైతుల సమస్యలను ఆలకించి సమస్యల పరిష్కారానికి ఇరిగేషన్ అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

## కల్తీ కల్లు తతంగం: రోడ్డు ప్రమాదాలు

**కుటుంబాల్లో కల్లోలం యువత పెడదారి పట్టడం**

**ప్రజల ఆరోగ్యానికి ముప్పు అధికారులు నిర్లక్ష్యం**





**రాజంపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**రాజంపేట మండల కేంద్రం మరియు సమీప గ్రామాల్లో కల్తీ కల్లు తతంగం విచ్చలవిడిగా వ్యాపిస్తోంది. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ప్రధాన లక్ష్యంగా మారుతున్నాయి. కల్తీ కల్లు దుకాణాలు రోడ్డు ప్రమాదాలను ప్రేరేపిస్తున్నాయి, అనేక కుటుంబాలు ఆరోగ్యం మరియు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయి. ప్రభుత్వ అధికారులు మరియు పోలీసు శాఖలు ఈ సమస్యను పట్టించుకోకపోవడం వలన ఈ తతంగం అనియంత్రితంగా విస్తరిస్తోంది. కల్తీ కల్లు తయారీలో రసాయనాలు, యూరియా, నిద్ర మాత్రలు వంటి హానికరమైన పదార్థాలు ఉపయోగించబడుతున్నాయి. ఈ కల్లు సేవించిన వ్యక్తులు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. అనేక కుటుంబాలు ఆర్థికంగా మరియు మానసికంగా దెబ్బతింటున్నాయి. యువత ఈ కల్తీ కల్లు వ్యసనానికి గురవుతోంది. చదువులు, ఉపాధి అవకాశాలు కోల్పోయి, వారు చెడు మార్గంలోకి నడుస్తున్నారు. కుటుంబాల్లో తల్లిదండ్రులు ఈ సమస్యను ఎదుర్కోలేక బాధపడుతున్నారు. ప్రభుత్వం మరియు అధికారులు ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారులు మరియు గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణాలపై సఖ్త్ పరిశీలనలు నిర్వహించాలని, కల్తీ కల్లు తయారీ మరియు విక్రయాన్ని నిరోధించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే, యువత మరియు సమాజం యొక్క భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉంది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, కల్తీ కల్లు తతంగానికి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. లిముగింపు:కల్తీ కల్లు సమస్య రోజురోజుకు విషమిస్తోంది. ప్రభుత్వం మరియు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యువత మరియు కుటుంబాల భవిష్యత్ కోసం ఈ సమస్యను పరిష్కరించడం అత్యవసరం. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ఈ తతంగాన్ని అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారు. ప్రజలు తమ భవిష్యత్తు కోసం తక్షణ చర్యలు కోరుతున్నారు.

## అంబరాన్నంటిన పెద్దాయన జన్మదినం వేడుకలు



**ప్రజా జ్యోతి ప్రతినిధి, ఫిబ్రవరి 10 బీర్కూరు. :** రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు , మాజీ డీసీసీబీ చైర్మెన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి ,నియోజకవర్గ నాయకులు, బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సందీప్, యూత్ ఐ కాన్ శశికాంత్, ప్రజలు,అభిమానులతో కలిసి జన్మధినాన్ని జరుపుకున్న పోచారం .తన జన్మదినం సందర్భంగా ఇష్ట దైవం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు .ఈ సందర్భంగా పోచారం కు, అక్షింతలతో ఆశీర్వదించిన పండితులు.
అనంతరం వర్ని మండల కేంద్రంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారునసురుల్లాబాద్ మండల కేంద్రంలో స్థానిక నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలలో కేక్ కట్ చేశారు.అనంతరం బాన్సువాడ పట్టణంలోని తన పుట్టినరోజు పురస్కరించుకుని మొక్కలను నాటి, నివాసం వద్ద స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన బారీ కేక్ ను కట్ చేశారు.ఈసందర్భంగా బాన్సువాడ మరియు వర్ని మండల కేంద్రాలలో పోచారం అభిమానులు ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరాన్ని ప్రారంభించి, దాతలను అభినందించారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ప్రభుత్వ పనులు ప్రారంభం!

**ప్రజల ఆందోళన, ఎంపీడీవో స్పందన లేదు**



**రాజంపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తూ ప్రభుత్వ పనులు రాజంపేట మండల పరిధిలోని అన్నారం తాండ గ్రామంలో ఐదు లక్షల నిధులుతో నూతన సీసీ రోడ్డు పనులు సోమవారం ప్రారంభించబడ్డాయి. ఈ విషయంలో స్థానిక ఎంపీడీవో అధికారి రఘురాం కు పరుమాళ్ళు ఫోన్ చేసినప్పటికీ, అతను స్పందించలేదు. ఈ పనులు ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తున్నాయని మరియు ఇది ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించే ప్రయత్నంగా పరిగణించబడుతోంది. గ్రామంలోని ప్రజలు ఈ పనుల ఆపాలని ఆందోళన చెందుతున్నారు. పనులను తక్షణం ఆపాలని మరియు ఎన్నికల కోడ్ ని కఠినంగా పాటించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక పంచాయతీరాజ్ అధికారులు ఈ పనులు ప్రారంభించడానికి కారణాలు మరియు అనుమతులు ఇవ్వబడిన విధానం గురించి వివరణ ఇవ్వాలి. అయితే, ఇది ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తున్నందున, ఈ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవడానికి ఎంతైనా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా 30వ వనభోజన కార్యక్రమం

**నిర్వహించిన జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం**

**జహీరాబాద్, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 30వ వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు సురేష్ షెట్కర్ గారు మరియు బాల్కొండ మాజీ శాసన సభ్యులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ మరియు మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈ చంద్రశేఖర్ పాల్గొని వనభోజన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులు అందరూ ఐక్యమత్యంతో ఉంటూ జహీరాబాద్ పట్టణంలో అనేక రకాల స్వయం అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడమే కాకుండా రాజకీయంగా ప్రతిసారి పురపాలక సంఘం ఎన్నికలలో ముగ్గురు నలుగురు కౌన్సలర్ లు జహీరాబాద్ పురపాలక సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎందుకు నాకు చాలా ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు అదేవిధంగా పద్మశాలీలు రాజకీయ ఎదుగుదల కోసం నేను ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు మంచి ప్రతిభ శాలిలు అదేవిధంగా ప్రతి కార్యక్రమాన్ని ఐక్యతతో నిర్వహిస్తారు అనేక రకాల కులాలకు ఆదర్శంగా నిలుస్తారు అని మాట్లాడుతూ కార్యక్రమం నిర్వహించిన చోట గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పద్మశాలి భవనం నిధుల కొరతతో అసంపూర్తిగా ఉన్నందున దానిని సంపూర్ణంగా తీర్చిదిద్ది పద్మశాలి కుల బంధువులకు అందించుటకు నా నిధుల నుండి రూపాయలు ఐదు లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్



కార్పొరేషన్ చైర్మన్ సూచనల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీల సంఖ్య మేరకు టికెట్లు కేటాయించుటకు నా వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు అందుకు సంతోషం వ్యక్తం చేసిన జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు తెలంగాణ రాష్ట్రం మిల్లన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు హర్షధ్వనాలు తెలియజేసినారు. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ పద్మశాలీలు మంచి సౌమ్యులు మృదు సభవులు అనేక రంగాలలో ప్రతిభ కనబరుస్తారు. ప్రతిభవంతులుగా ఉంటారు అదే విధంగా జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో ఎదుగుదలకు నా వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని తెలిపినారు అదేవిధంగా ఈ ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఏమైనా నిధుల కొరత ఉన్నట్లయితే మంత్రి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక నిధులు సాధించి పద్మశాలి నూతన భవనంలో



మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు ప్రతి సంవత్సరం పద్మశాలి కుల బంధువులందరూ ఐక్యమత్యంతో ఉంటూ ఇలాంటి వనభోజనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి నన్ను ఆహ్వానించినందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ కార్యవర్గ సభ్యులు కర్దాస్ మనోహర్ గడ్డం నాందేవ్ మాజీ కౌన్సిలర్ పి. రాములు నేత జహీరాబాద్ పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పువ్వుల సంతోష్ న్యాయ వాదులు కర్దాస్ పవన్ డాక్టర్ ఒగ్గు విటల్ కనికుంట్ల నర్సింలు సగం విటల్ టీచర్ గుండ్ల మల్లన్న బండారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వయంకృషి రాష్ట్ర అవార్డు గ్రహీత మరెల్లి వెంకటయ్య సుదర్శన్ పొడిపాక నాగరాజు సగం విజయ్ అడిగే అంజన్న గడ్డం పాండు గూడ జగన్ పెగడ శ్రీనివాస్ ఇంజమూరి మల్లేశం కొండా శివరాజ్ కూడా జగన్ గుండ్ల మల్లన్న గాజుల వెంకట్ పల్లె శ్రీనివాస్ మహిళా సంఘం నాయకులు పండాల రమాదేవి కొండా వసంత పెగడజ్యోతి దేవదేశీ శ్యామల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## శివాలయం,రామాలయం నిర్మాణం కోసం భూమిపూజ..



**– ఒక్క కోటి 50 లక్షలతో రెండు ఆలయాలకు భూమి పూజ**

**– తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటన్న**

**మనోహరాబాద్, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి )** మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా శివాలయం,రామాలయం నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు.మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచి ప్రభావతి పెంటన్న గ్రామస్థులతో కలిసి సోమవారం నాడు బంగరమ్మ ఆలయ పంతులు వేణు శర్మ తో కలిసి ఒక కోటి 50 లక్షల వ్యాయంతో రెండు దేవాలయాలకు ముగ్గుపోసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో శివాలయం, రామాలయం ఏర్పాటు చేసుకోడం సంతోషంగా ఉందని తెలిపారు.గ్రామస్థులు మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి,నర్సింలు,సత్యనారాయణ, మహిపాల్,వెంకటేష్, నాగరాజు,పద్మయ్య,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**కంగ్టి, ఫిబ్రవరి10 (ప్రజాజ్యోతి) :** కంగ్టి మండలంలోని మూర్కుంజల్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి సోమవారం నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికీ శాలువాతో సన్మానించారు. అనంతరం పలుగ్రామాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులు అందించారు. చౌకన్ పల్లి గ్రామానికి చెందిన పెంటయ్యకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 28,500రూపాయలు, గాజులపాడ్ తాండకు చెందిన జాదవ్ సతీష్, లను 18,500 రూపాయల సిఎంఆర్ చెక్కులను అందించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ లు సాయిలు, గంగారాం, నాయకులు మాణిక్ రెడ్డి, సాయ గౌడ్, సాయిరెడ్డి, బాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు..



**పేట మండల విద్యాధికారి వెంకటేశం....**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి :** విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు.సోమవారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా విద్యార్థులు కలెక్టర్ గా పూజ.డిప్యూటీ కలెక్టర్గా రాఘవి. డీఈవోగా రాధిక డిప్యూటీ డీఈవోగా ఆయేషా.ఎంఈఓ గా నాగలక్ష్మి. హెచ్ఎం గా కీర్తన ఉపాధ్యాయులుగా సరళ మానస అఖిల శ్రీవల్లి తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సిద్ధిరాములు రాధిక అశ్విని రాణి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు....

## ఆపద ఉన్నవారికి అండగా ఉంటా గుర్రపు మచ్చేందర్



**నారాయణఖేడ్:** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే జిఎంఆర్ ఫౌండేషన్ ఉద్దేశమని గుర్రపు మచ్చేందర్ అన్నారు. సోమవారంనాడు మనూర్ మండలంలోని బెల్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగుళ్ల మల్లేశ్వరి భర్త చనిపోయి కుటుంబ పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికైనా ఏ ఆపద ఉన్న తనకు సంప్రదించాలని కోరారు. తనకు సాధ్యమైనంతవరకు సాయం చేస్తానని కోరారు. కృష్ణపూర్ తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, ర్యాల మడుగు తాజా మాజీ ఎంపీటీసీ అంబ్రె నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజ్, అనుముల తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ



**నారాయణఖేడ్:** పట్టణంలోని చారిత్రాత్మక కాశీనాథ్ ఆలయంలో ఆదివారం రాత్రి మహా పడిపూజ కార్యక్రమం కాశీనాథ్ శివస్వాముల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైదిక పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, రుద్రాభిషేకం,అష్టోత్తర శతనామావళి, సహస్రనామావళి, భజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ మండలాల శివ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కాశీనాథ్ శివ స్వాముల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అధికారుల నిర్లక్ష్యం తప్పుడు సర్వేలతో నక్ష రోడ్డు మాయం...

**– ఇటు రైతులకు అటు పారిశ్రామికవేతల మధ్య కొరివిగా మారిన రోడ్డు**

**ఉన్నతధికారులు స్పందించాలని ముప్పిరెడ్డి పల్లి గ్రామ రైతుల ఆందోళన**

**మనోహరాబాద్, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి )** పరిశ్రమల ఏర్పాటుకోసం గత ప్రభుత్వం కొండాపూర్ పారిశ్రామిక వాడ ఏర్పాటు రైతుల నుండి భూములు తీసుకుని పరిశ్రమల శాఖ కు అందించింది ఇంతవరకు బాగానే పరిశ్రమల ఏర్పాటుకు స్థానిక రెవెన్యూ అధికారులు ఇస్తారీతిలో సర్వే చేసి భూములు అప్పగించారు.భూముల కేటాయింపు లో కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతం కు అనుకుని ఉన్న ముప్పిరెడ్డి పల్లి రైతులు వ్యవసాయ భూములు అనుకుని ఉండగా రైతుల పొలాలకు వెళ్లే నక్ష దారి ఎన్నో ఏళ్లుగా ఉండగా పరిశ్రమల ఏర్పాటు కోసం అధికారులు చేసిన అసంబద్ధ సర్వే వల్ల తాము వాడుకుంటున్న దారి



పరిశ్రమలకు కేటాయించిన స్థలలోకి వెళ్ళిపోయింది అని తెలియడం తో ముప్పిరెడ్డిపల్లి గ్రామ రైతులు అధికారుల తీరు పై బగ్గుమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ దారి ని తమకు కేటాయించి మిగతా భూములు ఏమైనా చేస్కోండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.లేకుంటే తమ రైతుల నుండి సేకరించిన భూములను తిరిగిచ్చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్య పై ఉన్నతధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

## శివ నామస్మరణతో మారుమ్రోగిన తుక్కాపూర్



**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 10:** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమం గురు స్వామి శ్రీశైలం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. తుక్కాపూర్ గ్రామమంతా శివనామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ సన్నిధానం గురుస్వామి శ్రీశైలం మరియు సన్నిధానం స్వాములు,ఇతర గ్రామల స్వాములు మరియు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, సతీష్ కుమార్,క్రిష్ణ(కిట్టు), మహేందర్ లు అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు . మరియు ఈ పూజ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన వారికి మరియు ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ సన్నిధానం స్వాములు ధన్యవాదాలు తెలియజేశారు.

## మల్లన్న స్వామి దీవెనలు ప్రజలందరికీ లభించాలి







**కాశగుట్ట మల్లన్న జాతరకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు,,,,,**

**మల్లన్న స్వామి దర్శించుకున్న బాలరాజు యాదవ్,,,,,,**

**రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10** రామాయంపేట పట్టణంలో కాశకుట్టపై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వందల సంవత్సరాల నుండి ప్రజలు పూజలు నిర్వహిస్తూ వారికి కొంగుబంగారంగా వెలిసినాడని స్థల పురాణం తెలుపుతున్నది స్వయంభుగా కాశగుట్టపై వెలిసిన మల్లన్న స్వామికి ప్రతి సంవత్సరం బాగా మాసంలో జరిగే జాతర ఉత్సవాలు అతి వైభవంగా కొనసాగుతాయి యాదవులు ఎనిమిది రోజులపాటు ఉపవాసాలు పరిశుభ్రంగా ఉంటూ స్వామివారికి బోనాలు బండ్లు పండుగ నిర్వహిస్తారు ఈ సంవత్సరం మల్లన్న స్వామి దర్శించుకోవడానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక



పూజలు నిర్వహించారు ఎమ్మెల్యేకు యాదవ సంఘం పెద్దమనుషులు భక్తులు పెద్ద ఎత్తున స్వాగతం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మల్లన్న స్వామికి పూజ నిర్వహించి రామాయంపేట పట్టణంతో పాటు మెదక్ నియోజకవర్గ ప్రజలందరూ కూడా మల్లన్న స్వామి ఆశీస్సులను ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ గొర్రె పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ మల్లికార్జున స్వామిని కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## పట్టభద్రులు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలి

**ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :** పట్టభద్రుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ సేవ చేసేందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోరారు. జిల్లా కేంద్రం సిద్దిపేట మున్నూరు కాపు సంక్షేమ సంఘ భవనంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పట్టభద్రులు నిరుద్యోగులు ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించారు. అనంతరం ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ.. ఉన్నతమైన ప్రొఫెసర్ ఉద్యోగానికి రిజన్ చేసి పట్టభద్రుల హక్కుల సాధన కోసం ఎమ్మెల్సీ గా పోటీగా పోటీ చేస్తున్నాను అన్నారు. తన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ప్రతి నెల జీతం లోంచి 30% పట్టబదుల సంక్షేమానికి వినియోగించానన్నారు. పట్టభద్రుల నిరుద్యోగుల సమస్యలను వారి బాధలను దగ్గరుండి చూసిన తనకంటే బాగా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేరని స్పష్టం చేశారు. విద్యను వ్యాపారం చేసుకుని కోట్లాది రూపాయలను సంపాదించి నరేందర్ రెడ్డి పట్టపద్రులు ఎమ్మెల్సీ పోటీ చేస్తుంటే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. రాజకీయాలు చేయడానికి రావడం లేదని నూతన ఓ రవడికి నాంది పలికేందుకు వస్తున్నాను అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తల్చుకుంటే చరిత్ర సృష్టించవచ్చని నిరూపిసామన్నారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రులందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జగదీశ్వర చారి, ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు వందలాది మంది పట్టభద్రులు పాల్గొన్నారు.



## అభ్యంతరాలు తెలియజేయండి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ (ప్రజాజ్యోతి )10 ఫిబ్రవరి,** మెదక్ మండలంలోని రాజ్ పల్లి, హవేలీ ఘన్పూర్ మండలంలో మద్దుల వాయి గ్రామాల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై అభ్యంతరాలు తెలపాలని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. సోమవారం మెదక్ మండలం రాజ్ పల్లి, హవేలీ ఘన్పూర్ మండలం మద్దుల వాయి గ్రామాల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటులో భాగంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల అభ్యంతరాలపై సమీ క్షించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, మద్దుల వాయి,రాజ్ పల్లి పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసుకోవడం జరిగిందని మద్దుల వాయు (08) పోలింగ్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, 8 వార్డులు ఉన్నాయని 189 పురుష ఓటర్లు ఉండగా, 231 మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు. రాజ్ పల్లి లో (10) వార్డులకు గాను (10) పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయగా 959 పురుష ఓటర్లు ,1097 మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు. పొలిటికల్ పార్టీలు పోలింగ్ స్టేషన్ కు సంబంధించిన అభ్యంతరాలు తెలపాలని ఈ సమావేశం ద్వారా అడిషనల్ కలెక్టర్ సూచించారు. డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డీఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి,నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ మాధవానంద స్వామి కర కమలములచే రేణుకా మాత విగ్రహ ప్రతిష్టాపన







**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10** మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుకా మాత ఆలయం లో సోమవారం రోజున వేదమంత్రోచ్చారణాలతో శ్రీశ్రీ మాధవానంద స్వామి దివ్య కర కమలములచే రేణుకా మాత విగ్రహ ప్రతిష్టాపన ప్రాణ ప్రతిష్ట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా మాధవానంద స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భక్తియే మోక్ష మార్గమని అందరూ దేవారాధన చేయాలని ఆలయంలో నిత్యం పూజలు నిర్వహించాలని భక్తులను ఉద్దేశించి తెలిపారు అదే విధంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం పోరాట సమితి అధ్యక్షుడు ఎలికట్ట విజయకుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ ప్రముఖులు కృష్ణ గౌడ్ పుండరీకం గౌడ్ గ్రామ గౌడ సంఘం సభ్యులు గ్రామ పరిసర ప్రాంతాల భక్తులు చిన్నలు పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# నియామక ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

## - హెచ్ఆర్ రంగంలో ఏఐ ఆధారిత జెడ్ఇంటర్వ్యూఏఐ ఆవిష్కరణ





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** నియామక ప్రక్రియలో ఉన్న సమస్యలను అధిగమించడమే లక్ష్యంగా రిక్తం గ్రూప్ తన అధునాతన జెడ్ఇంటర్వ్యూఏఐ ను ఆవిష్కరించింది.ఈ నూతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్లాట్‌ఫారమ్ ఆటోమేటెడ్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ నియామక ప్రక్రియను సరికొత్తగా మార్చనుంది.ఇది హెచ్ఆర్ రంగంలో విప్లవాత్మక మార్పులకు ఆజ్యం పోయనుంది.ఈ మేరకు బంజారా హిల్స్ తాజ్ దక్కన్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్ఇంటర్వ్యూఏఐ వ్యవస్థాపకుడు, సీఈవో (రిక్తం టెక్నాలజీ కన్సల్టింగ్‌లో డైరెక్టర్) సిద్ధరామ్ శింగశెట్టి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సును ఉపయోగించి టాలెంట్ హైరింగ్‌ను సులభతరం చేస్తున్నామని చెప్పారు.దీని ద్వారా సంస్థలు సమయాన్ని,వనరులను ఆదా చేసుకోవచ్చని తెలిపారు. పదిహేనేళ్ళుగా రిక్తమ్ టెక్నాలజీ కన్సల్టింగ్ ప్రపంచవ్యాప్తంగా టయోటా, నైకి,గూగుల్, ప్రాక్టర్ %డ% గాంబుల్ వంటి ప్రముఖ కంపెనీలకు కన్సల్టింగ్ సేవలు అందిస్తుందని తెలిపారు.ప్రస్తుతం నియామక ప్రక్రియలో వేగం, కచ్చితత్వం, సమానత్వం చాలా అవసరం అన్నారు. సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం ఇప్పటికీ సమస్యగా ఉందన్నారు.అనువైన అభ్యర్థుల కోసం విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. జెడ్ఇంటర్వ్యూఏఐ ఈ సమస్యలను ఏఐ ఆధారిత ఇంటర్వ్యూల ద్వారా పరిష్కరిస్తుందని తెలిపారు. ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ జాప్యాలు తొలగించడం, పక్షపాత రహిత మూల్యాంకనం, డేటా ఆధారిత విశ్లేషణలతో సమర్థవంతమైన అభ్యర్థులను ఎంపిక చేసుకోవచ్చన్నారు. సంప్రదాయ నియామక ప్రక్రియకు కొత్త అర్థాన్ని ఇస్తూ.. సమర్థవంతమైన, వినూత్నమైన పరిష్కారాన్ని అందిస్తున్నామని తెలిపారు. మా లక్ష్యం సంస్థలకు సరైన ప్రతిభను గుర్తించడంపై దృష్టి పెట్టడమేనన్నారు. మా ఏఐ అవతార్లు సమయ పరిమిత ఇంటర్వ్యూలను నిర్వహిస్తాయని తెలిపారు. జూన్ 2024లో సాఫ్ట్ లాంచ్ పైలట్ గా ప్రారంభమైన జెడ్ఇంటర్వ్యూఏఐ కొన్ని నెలల్లోనే వేగంగా విస్తరించిందన్నారు. ప్రతి నెలా వేలాది ఏఐ ఇంటర్వ్యూలను నిర్వహించే స్థాయికి చేరుకుందన్నారు. ఈ అభివృద్ధి ఆధునిక నియామక సమస్యలను పరిష్కరించడంలో ప్లాట్‌ఫామ్ ప్రాముఖ్యతను రుజువు చేస్తుందన్నారు. ఈ ఉత్పత్తికి రిక్తం ఇప్పటికే 200,000 డాలర్ల సీడ్ ఫండింగ్ పొందిందన్నారు. దీని ద్వారా సంస్థ అభివృద్ధి ప్రణాళికలకు బలమైన పునాదిని పడిందన్నారు.వ్యవసాయ రంగంలో ప్రొఫెషనల్ పెట్టుబడిదారులను ఆకర్షించి మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

## మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి





-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం బచ్చుగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట రెడ్డి, అంతిరెడ్డి, బిక్షపతి, రామచందర్, జంగారెడ్డి, గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం



-అబ్బురపార్చిన డోలు కళాకారుల విన్యాసాలు
-స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి
-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బిజ్వార్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో వేద పండితులచే మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కల్యాణోత్సవం కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరై స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వారణాసి ఎల్వేరు బృంగి మఠము మలేఖేడ్ మధ ఘన గురులింగ జంగమ చంపట్టాధ్యాక్షులు 108 కోటేశ్వర శివాచార్యులు రాస్నం మల్లయ్య స్వామి, కోకట్ శివరాజయ్య స్వామి, శివానంద స్వామి రాస్నం వైదికరత బీరుదాంకితులచే పూజా సమారంబము చేశారు.తదుపరి సర్వశ్రీ గొట్టపల్లి మల్లప్ప, పెద్దెముల్ బిరప్ప, నందర్వార్ బీరు బృందంచే డోలు కళాకారులు చేసిన విన్యాసాలు అందరిని అలరించాయి. అదేవిదంగా విశ్వనాథ్పూర్ బీరప్ప కుక్కింద పోషప్ప, నాగులపల్లి నరసింహ్మం కళాకారులచే ఒగ్గు కథ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాకుడు కిష్టప్ప మాట్లాడుతూ తన తండ్రి ఎల్లప్ప ఎంతో మందికి చేసిన సేవ కార్యక్రమాలతో పాటు జాతర ఉత్సవాలు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత 29 సంవత్సరాలుగా బిజ్వార్, బొంకులు గ్రామ ప్రజల సహకారంతో ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు.ఈ జాతర ఉత్సవాలకు తాండూరు మం డలం తో పాటు యాలాల మండలం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేక మంది భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.కళ్యాణోత్సవం అనంతరం దేవాలయ నిర్వాహకులు కుర్వ చిలకమ్మ, కుర్వ బాలమ్మ, కుర్వ విజయ, కిష్టయ్య,కుర్వ శ్రీలత, బసంతు,కుర్వ మమత,బాల్ రాజ్, కుర్వ శిరీష మహేష్ కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, పలువురు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాపై పార్టీలకతీతంగా ఫిర్యాదు.



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి) :** సర్వేనెంబర్ 233/21, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలో శ్రీ సాయినాథ్ కాలనీ శివాలయం పక్కనే ప్రభుత్వ భూమి 1,100 గజాల ప్రభుత్వ స్థలాన్ని నిన్న ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేసుకుంటున్న నేపథ్యంలో ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసినా సరైన విధంగా స్పందించకపోవడంపై ఫిర్యాదు చేయడమే కాకుండా, ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణం కూల్చివేసి కబ్జాదారుడు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పార్టీలకతీతంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీల గోపాల్ రెడ్డి మరియు బీజేపీ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు, వివిధ పార్టీల సీనియర్ నాయకులు కలిసి కలెక్టర్ , మరియు అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది..అదే విధంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ డంపింగ్ యార్డ్ మరియు ప్రగతి నగర్ డంపింగ్ యార్డ్ స్థలాలు,మరియు కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలకు అతీతంగా మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు,నాయకులతో కలసి కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది.అదే విధంగా ప్రజాప్రతినిధులు, నాయకులు కార్పొరేషన్ పరిధిలో భూ కబ్జాలకు గురి కాకుండా పార్టీలకతీతంగా ఆయా పార్టీల నాయకులు కలిసి ముందుకు రావాలని మాజీ మేయర్ తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ ఎజెండా - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి) :** ఎమ్మెల్యే శ్రీ వివేకానంద్‌పెట్‌బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, ఎమ్మెల్యే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారం తన మొదటి ప్రాధాన్యత అని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని సమగ్రంగా పరిశీలించి, తగిన వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు ఇస్తున్నాం" అని తెలిపారు.పలు సమస్యలు, ముఖ్యంగా నీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజ్ సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ఆయా శాఖల అధికారులను వెంటనే సంప్రదించి, ప్రజలకు తగిన సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం నాయకులు-సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రిచ్ మైండ్స్ ఎలిమెంటరీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెస్టి ఫుడ్ ఫెయిర్ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం,హెచ్ఏయల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రిచ్ మైండ్స్ ఎలిమెంటరీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెస్టి ఫుడ్ ఫెయిర్ లో పాల్గొన్నారు..అనంతరం విద్యార్థులు వండిన రుచికరమైన వంటలు తిని కూన శ్రీశైలం గౌడ్ ఆనందించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. ముందుగా రుచికరమైన పదార్థాలు తయారుచేసిన విద్యార్థులను అభినందించారు..విద్యతో పాటు సమసమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తిత్వం కూడ అలవర్చుకోవాల న్నారు.. నైతిక విలువలు,నైపుణ్య అభివృద్ధి పెంపొందించే అంశాలపై దృష్టి సాధిం చాలన్నారు ..పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అన్ని ర ంగాలపై అవగాహన కల్పిం చాలన్నారు.. పాఠశాల చైర్మన్ మహమ్మద్ మెహబూబ్ అ లీ, అకాడమిక్ డైరెక్టర్ మహ మ్మద్ బి లాల్, ప్రిన్సిపల్ మంజుల సురేఖ, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీర్జా రషీద్ బేగ్, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన నియోజకవర్గ ప్రజలు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు డివిజన్లలోని కమిటీ సభ్య లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇ ంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పలు శుభకార్యాలకు మరియు కల్యాణ పత్రికలు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేసి ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరిన నియోజకవర్గ ప్రజలు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాత్లావత్ గట్య్వా నాయక్ పుట్టిన రోజు



**పరిగి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :**బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేసిన పాత్లావత్ గట్య్వా నాయక్ పుట్టిన రోజు ను సోమవారం ఘనంగా జరుకున్నారు. ఈ సందర్భంగా పాత్లావత్ గట్య్వా నాయక్ పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, యం రవీందర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి



జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి , జనవరి 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపిటిసి ,జెడ్ పిటిసి, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ , ఎంపిటిసి ,జెడ్ పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్ లు మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని అన్నారు .ఆర్ ఓ లకు ,ఏ ఆర్ ఓ లకు , పి ఓ లకు ,ఏ పి ఓ లకు మాస్టర్ ట్రైనీలచే శిక్షణ ఇవ్వడం జరుకుతున్నదని , శిక్షణ లో నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని అన్నారు . ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శ కంగా నిర్వహించాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రిం చాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 11 తేదీన ఆర్ ఓ లకు ,ఏ ఆర్ ఓ లకు జహీరాబాద్ , నారాయణఖేడ్ , సంగారెడ్డి డివిజన్లలోనూ, 12,13 తేదీలలో పి ఓ లకు ,ఏ పి ఓ లకు ఆయా మండల ప్రధాన కార్యాలయా లలోను , 15 తేదీన ఎంపిటిసి ,జెడ్ పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం శిక్షణకార్యక్రమం ఉంటుందని తెలిపారు .అనంతరం మాస్టర్ ట్రైనర్ సంగమేశ్వర్ నామినేషన్ల ప్రక్రియ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు . ఈ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి , ట్రైనీ కల్లెక్టర్ మనోజ్ , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డిపిఓ సాయిబాబా , ఎన్నికల నోడల్ అధికారులు , రెవెన్యూ డివిజినల్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు .

## హనుమంతు ఆరోగ్యం పై ఆరా తీసిన ఎమ్మెల్యే బిఎంఆర్



**తాండూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హనుమంతు గత వారం రోజులపాటు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోమవారం రోజు గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం విషయంలో కార్యకర్తలకు అండగా ఉంటానని ఏ ఆపద వచ్చిన తను కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. పేదల ఆరోగ్యం కి పెద్ద పేట వేసేందుకు రూ 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన విషయం గుర్తు చేశారు. అలాగే అత్యవసర పరిస్థితిలో మెరుగైన వైద్యం చేయించుకున్న ఎంతోమందికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించమని చెప్పారు. ఈ హన్మంతును పరిమర్శించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,బొట్టు నర్సిములు తదితరులు ఉన్నారు.

## శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయ 86వ బ్రహ్మోత్సవాలు





**5రోజుల పాటు ప్రత్యేక పూజలు**

**జమ్మికుంట, ఫిబ్రవరి10, ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంటలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం -బొమ్మల గుడి లో 86వ బ్రహ్మోత్సవాలు సోమవారం స్వామివారి ధ్వజారోహణ తో ఘనంగా ప్రారంభించారు.. దీనితో ఆలయ పరిసరాలలో శివనామస్మరణ తో మారుమోగాయి. ఆలయ ట్రస్టీలైన కొండూరు సభ్యులు అమర్నాథ్ దంపతులచే ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో ధ్వజారోహణము, అగ్ని ప్రతిష్ట ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. 11 ఫిబ్రవరి2025 మంగళవారం ఉదయం నిత్యసేవా కార్యక్రమం, సాయంత్రం స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం, 12 ఫిబ్రవరి2025న మధ్యాహ్నం శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం,13ఫిబ్రవరి2025 రాత్రి పెద్ద రథోత్సవం,14ఫిబ్రవరి2025 ఉదయం 11 గంటల 20 నిమిషాల నుండి చిన్న రథోత్సవ కార్యక్రమం జమ్మికుంట పురవీధుల గుండా నిర్వహిస్తూ తపస్వి డ్యాన్స్ అకాడమీ వారిచే నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడును..15ఫిబ్రవరి2025 స్వామివారికి పవళింపు ఏకాదశి స్వామి వారు గర్భాలయ ప్రవేశం తో బ్రహ్మోత్సవ ముగింపు తో కార్యక్రమాలు నిర్వహించనున్నారు..

## మహా కుంభమేళకు బయల్దేరిన జమ్మికుంట వాసులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మల గుడి గంగాధర్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా కుంభమేళకు విశ్వేశ్వర ఆలయం నుండి అయోధ్య ప్రయాగ శాలపీఠం చాందా మహంకాళి దేవాలయం కాశీ గయా దేవాలయాలకు దర్శనం కోసం జమ్మికుంట పట్టణం నుండి 40 మంది ప్రయాణికులతో బయలుదేరారు..దర్శించు యాత్రలు రాంటెక్ -రామాలయం, మైహర్ శారదాదేవి శక్తిపీఠం, చిత్రకూట్ - రాముని ప్రదేశం, ఆలహాబాద్ - త్రివేణి సంగమం, కాశి - జ్యోతిర్లింగం, అయోధ్య - రామమందిరం పుణ్యక్షేత్రాలు దర్శించనున్నారు.. ఈ కార్యక్రమంలో పంతాటి రవీందర్- తిరుమల దంపతులు, గౌతమి శిరీష, సముద్రాల ఐలయ్య,మద్ది రాజన్న దంపతులు,పంతాటి పుష్పలీల,కాటం వీరస్వామి లక్ష్మీ, దంపతులు. వీరెల్లి మల్లక్క,గొట్టేముక్కుల మల్లక్క, లక్ష్మి, నాలకంటి సరోజన,మాడిశెట్టి వనమాల,.పంజాల సరోజన,దుంప మల్లయ్య, అన్నపూర్ణ,వెంకట మల్లయ్య, రాజమణి,జంగ మధు,కొండవేన సమ్మయ్య, జంగ కనకయ్య,మధుకర్ తదితరులు వెళ్లారు..

## శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల అర్బన్,ఫిబ్రవరి 10,(ప్రజాజ్యోతి). :** బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో సన్మానించారు.వెంట బీర్పూర్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలి

**కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి..**
**నిరుద్యోగులకు అండగాకాంగ్రెస్ ప్రభుత్వం..**
**ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యం**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్ట భద్రులు సమస్యలు పరి ష్కారం అవుతాయని, ఇం దుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభ ద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఉలకబోస్తున్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని పేర్కొన్నారు. ఒక్క ఏడాదిలో ఏ రాష్ట్రంలోనూ ఇలా ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవు అని తెలిపారు. కమిట్మెంట్ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్న దని పేర్కొన్నారు. పట్టభద్రు లు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తమకు న్యా యం జరుగుతుందని భావి స్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించేందుకు పట్టభద్రులు కంకణబద్ధులై ఉన్నారని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంతోనే నిరుద్యోగు లకు ఉపాధి ఉద్యోగ అవ కాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

# కుల గణన సర్వే చేసి బీసీలకు అన్యాయం చేస్తారా...?

**హిందూ బిసి, ముస్లిం బిసి లనీ ప్రపంచంలో ఎక్కడైనా ఉందా...?**
**బీసీలను నష్టపరిచే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము...**
**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏన్నం ప్రకాష్**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం చేసేలా ఉందనీ, సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి చూపించారని, హిందూ బిసి, ముస్లిం బీసీలనీ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కొత్త పదాన్ని సృష్టించారని , దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాల నేత ఏన్నం ప్రకాష్ అన్నారు. సోమవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగనన సర్వే బీసీలకుఎంతోఉపయోగపడుతుందని భావిస్తే నేడు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన లెక్కలు , వివరించిన తీరును చూస్తుంటే బీసీ సమాజానికి తీవ్ర నష్టం చేకూర్చేలా ఉందన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 51 శాతం బీసీలు ఉంటే నేడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 46 శాతం చూపించారని, దాదాపు 21 లక్షల మందిబీసీలజనాభాతగ్గిపోయిందనీ, ఇది దారుణమైన విషయమన్నారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బిసి లను దెబ్బతీయడానికే ప్రభుత్వము ఈ కులగనన సర్వే చేసిందనే ఆరోపణలువినిపిస్తున్నాయన్నారు. బీసీ ల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మళ్ళీ రీ సర్వే చేయాలనీ, అలాగే హిందూ ముస్లిం , బీసీ పదాన్ని కూడా తొలగించాలని అయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో మొండిగా వ్యవహరించి బీసీ ల కు అన్యాయం చేయాలని చుస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని , భారీ ఎత్తున ఉద్యమిస్తామనీ ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఆర్నకొండ జెడ్పిహెచ్ఎస్ కు వాటర్ ప్లాంట్ బహుకరణ





**చొప్పదండి, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి):** లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో సోమవారం చొప్పదండి మండలంలోని ఆర్నకొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం దాత లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి చార్టర్ సభ్యులు పాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా 25,000 రూపాయల విలువ గల మినరల్ ఆర్వో ప్లాంట్ అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన లయన్ మోర భద్రేశం మాట్లాడుతూ పేద విద్యార్థుల సౌకర్యార్థం రక్షిత మంచినీటి వాటర్ ఆర్వో ప్లాంట్ అందించడం చాలా గొప్ప విషయమన్నారు. దాతల సహాయంతో పాఠశాలకు మరిన్ని అవసరాలు తీరుస్తామని అన్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు 5000 రూపాయలు బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఆర్నకొండ ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్, మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరంను గుర్తించి స్పందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి కి కృతజ్ఞతలు తెలుపుతూ మినరల్ వాటర్ ఆర్వో ప్లాంట్ అందించిన దాత పాత శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, స్కూల్ హెచ్ ఎం,మండల విద్యాధికారి దీక్షితులు శ్రీనివాస్, ప్రోగ్రాం చైర్మన్ తాటికొండ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణహరి, కొల్లూరి జితేందర్, తొడుపునూరి లక్ష్మయ్య,దూస రాము,బొల్లం సాంబమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు కానుగంటి రాజమౌళి, పైడిపల్లి లక్ష్మణ్ కుమార్, గొల్లపల్లి గంగాధర్, బల్మూరి హరిత, నడిపెల్లి వెంకటేశ్వరరావు, మొలుగూరి శ్రీకాంత్, ప్రార్థన, అనిత, చంద్రశేఖర్, కిషన్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి





**ప్రజావాణి ఫిర్యాదులు :30**
**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.**

**జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు .సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 30 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత ఆర్డీఓ లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





**జగిత్యాల క్రైమ్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:** గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## నామినేషన్ వేసిన బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొంరయ్య



**భారీ ర్యాలీ...తరలివచ్చిన ఉపాధ్యాయులు...**
**ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతా ....**
**బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానని,కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు.అనంతరం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు.గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు . ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లోబిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు.. అనంతరం మాజీ శాసనసభ్యులు , టీచర్స్ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్, ఎన్వీఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు జరగబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్యకు అవకాశం ఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు అనంతరావు, ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు పోలి సత్యనారాయణ నరేంద్ర రావు కృష్ణవేణి , ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్ ఏకగ్రీవ ఎన్నిక



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 10,(ప్రజాజ్యోతి). :** ఈ సందర్భంగా సెంట్రల్ ముస్లిం కమిటీ సభ్యులు మత పెద్దలు, స్థానికులు ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్ ఎన్నికైన సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఈద్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జమీల్ అహ్మద్ మాట్లాడుతూ తను గతంలో చేసిన సేవలకు గుర్తించి మరోసారి ఎన్నుకున్న సందర్భంగా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**అధికారులు సమయపాలన పాటించాలి**

**ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మజ, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అయిన అధికారులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు సమాచారం అందించి వారి అనుమతి లేకుండా జిల్లా అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులకు శాఖాపరమైన సమావేశాలు హైదరాబాద్ లో ఏవైనా ఉంటే ముందుగా జిల్లా యంత్రాంగం అనుమతి తీసుకోవాలని, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఉదయం సమయానికి వచ్చి అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేని సమయంలో, సీనియర్ అధికారి ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని, ప్రజలతో మర్యాదగా, జవాబుదారీతనంతో ప్రవర్తించాలని అన్నారు. ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా అర్జీలను వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన జి. జాన్సీ తన కుమార్తె భవానికు శాశ్వత దృష్టి లోపం ఉందని, తన కూతురుకు 100 శాతం దృష్టి లోపం ఉన్నందున 100 శాతం వైకల్యంతో సదరం సర్టిఫికెట్ జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ పరీక్షించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన బి. వినయ్ కుమార్ తనకు వికలాంగుల కోటాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి అర్హత, అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్ట కోటకు చెందిన డి. నర్సమ్మ తాను గత 50 సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తున్నానని, తనకు పట్టా పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగులతో చర్చించిన కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు తమ సమస్యలు తెలుపుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వినతి పత్రాన్ని అందించి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు ఆటో స్టాండ్ ఒకే సంఘానికి కాకుండా వివిధ సంఘాలకు లేదా టెండర్ రూపంలో ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో బిజీ సెంటర్ లలో స్త్రీ టీ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని, పేద, దివ్యాంగ మహిళలకు కూడా టీ స్టాల్స్ కేటాయిస్తామని, వివరాలు అందించాలని సూచించారు. దివ్యాంగుల కుటుంబ పరిస్థితులను, స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే ఇందిరమ్మ ఇండ్లలో కూడా దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా విడతల వారీగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. స్వయం ఉపాధి క్రింద యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి గల దివ్యాంగుల పేర్లు, దరఖాస్తులు అందించాలని, మహిళలు ఎవరైనా ఉంటే మహిళా శక్తి క్రింద అందిస్తామని, పురుషులకు ఇతర పథకాల క్రింద, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్ కంటే ముందే దివ్యాంగులు ఏర్పాటు చేసే వ్యాపారం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్రింద మహిళలకు వ్యాపారాలు చేయడం పట్ల శిక్షణ అందిస్తున్నామని, ఆసక్తి గల దివ్యాంగులు ఉంటే వారికి కూడా లాభసాటిగా వ్యాపారాలు చేయటం, అవసరమైన అనుమతులు, పెట్టుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.

కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు చేశామని, దివ్యాంగుల సహాయార్థం ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించడం జరిగిందని అన్నారు. నగరంలో వచ్చే మాల్స్, ఇతర నిర్మాణాలకు కూడా ర్యాంపులు ఉంటేనే అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, ఉపాధి కల్పనకు గల అవకాశాలపై దివ్యాంగులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రజలకు ఖమ్మం నగరం లోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ దగ్గర మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు వద్ద వెలుగు మట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసే విధంగా ఆర్చి ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు రెండు వైపుల నుంచి జరగాలని, మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసేలా సమాచార బోర్డులను సమీకృత కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్కు వచ్చేందుకు వీలుగా వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని అన్నారు. అర్బన్ పార్కుకు ప్రత్యేకంగా బస్సు సర్వీస్ నడిపేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. హైదరాబాదులోని ప్రగతి రీసార్ట్ ను ట్రెడిషనల్ ప్లాంట్స్ తో ఆకర్షణీయంగా తయారు చేశారని, అదే రీతిలో వెలుగుమట్ల అర్బన్ పార్కును ఆకర్షణీయంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని , ఒకసారి ప్రగతి రీసార్ట్ కు వెళ్లి పరిశీలించి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వీలైనంత అధికంగా బెస్ట్ వ్యూస్ కనిపించేలా సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులు ఇక్కడ ఫోటోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల మన పార్క్ కు మంచి గుర్తింపు రావాలని అన్నారు. పార్క్ లో సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన సైకిల్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పార్క్ కు ప్రజలు వచ్చి వన భోజనాలు చేసే విధంగా ఏర్పాటు ఉండాలని అన్నారు. పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యూ పాయింట్ దగ్గర చేపడుతున్న నిర్మాణాలు పరిశీలించి, సూచనలు చేశారు. క్యాంటీన్ పూర్తి ప్లాస్టిక్ రహితంగా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశల వారిగా అర్బన్ పార్క్ పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల చుట్టూతా ఫెన్సింగ్ ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, అటవీ బీట్ అధికారులకు యూనిఫామ్, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఏఈ అనిత, అటవీ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## వెదురు సాగు చేసే రైతుల ఇంట సిరుల పంట

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**






**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :** వెదురు సాగు చేయడం వల్ల రైతుల ఇంట సిరుల పంట పండినట్టేనని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమ వారం ఐ డి ఓ సి కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చంద్రుగొండ, ములకలపల్లి, గుండాల మండలాల ఏపిఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సీలు, వివో ఏసీలు, అటవీ శాఖ సిబ్బంది కి వెదురు పెంపకం పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల 18 వేల వెదురు సాగు లక్ష్యం ని కచ్చితంగా చేరుకోవాలని అందుకుగాను ఇండస్ట్రీస్ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారు మన జిల్లాలో వెదురు సాగు చేయడానికి సులభమైన పద్ధతులు, వివిధ రకాల వెదురు సాగు, వెదురు సాగు వల్ల ఉపయోగాలు, వెదురు ఉత్పత్తులు తదితర వాటి మీద రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగూడెం జిల్లాలో చంద్రుగొండ, ములకలపల్లి ,గుండాల మండలాలలోని భూములు వెదురు సాగుకు ఎంతో అనుకూలమని, అదేవిధంగా సాగుకు అవసరమైన నీటి వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎవరైతే ఐదు ఎకరాల వ్యవసాయం చేస్తూ బోరు సౌకర్యం వున్నఅటువంటి రైతులు ఒక ఎకరం వెదురు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పెద్ద రైతులు వారికున్న భూముల్లో ఒక ఎకరం చిన్న రైతులు అర ఎకరం లోనైనా వెదురు సాగు చేపట్టాలని దాని ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారు అన్నారు. మునగ, వెదురు సాగు అన్ని సమస్యలకు పరిష్కారమని కలెక్టర్ అన్నారు. మునగ సాగు ద్వారా స్వల్ప కాలంలోనే ఆదాయం సమకూరుతుందని, వెదురు సాగు ద్వారా ఎఫ్ డి లా ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం చేకూరుతుందన్నారు. వెదురు ను ఉపయోగించి కేవలం ఫ్లోరింగ్ , ప్యానలింగ్ మాత్రమే కాకుండా ఇప్పుడు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో బొగ్గు వినియోగంతో ఎక్కువ వాయు కాలుష్యం ఏర్పడుతుందని, దానికి బదులు వెదురు గుళికలు వినియోగించడం జరుగుతుంది అన్నారు. తద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీగా వెదురు గుళికలు అవసరం పడుతున్నాయని, ఈ అవసరమే వెదురు సాగును లాభాల బాటలో నడిపించనుంది అని తెలిపారు. అంతేకాకుండా నంద్యాలలో పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీ వారు వెదురు కొనుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొత్తగూడెం జిల్లాలో జామాయిల్ సాగుకు సమానంగా వెదురు సాగు చేపట్టాలని, ఆ దిశగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఆదివాసీల అభివృద్ధికి వెదురు సాగు ఒక్కటే మార్గమని వెదురు సాగు ద్వారా ఆదివాసీల సాంప్రదాయ వస్తువుల తయారీ చేపట్టవచ్చుని, అదేవిధంగా పోడు వ్యవసాయంలో వెదురు సాగు చేపట్టేలా అటవీశాఖ అధికారులు ఆదివాసీలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ రమ్య, డాక్టర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్లు అమృత, అక్షయ్, టెక్నికల్ మేనేజర్ కుసుమకుమారి, మూడు మండలాల అవి శాఖ అధికారులు, ఏ పీ ఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సి లు, వివో ఏసీలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల సమక్షంలో తుంబూరు.దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ ఆధ్వర్యంలో, మోఫి మానసిక వికలాంగుల సమక్షం లో మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు.దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు. అలాగే వారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ క్వింటా బియ్యం మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులు తుంబురు.దయాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భూక్యా.సురేష్ నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునవు.ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయుకురాళ్ళు రాయల.కృష్ణ వేణి,సమీరా,సుకన్య, ఎదులాపురం మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ధంసాలపూరం బ్రిడ్జి వద్ద జరుగుతున్న ప్రమాదాలు నియంత్రణకు ఖానాపురం హవేలీ, ట్రాఫిక్ పోలీసులు ,ఆర్ అండ్ బి చర్యలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఇటీవల ఖమ్మం నగర శివారులోని ధంసాలపూరం బ్రిడ్జి వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఆర్ అండ్ బిఅధికారులతో కలసి ఖానాపురం హవేలీ, ట్రాఫిక్ పోలీసులు సోమవారం సందర్శించారు. వంతెనపై రోడ్డు ప్రమాదాల గల కారణాలు విశ్లేషించారు. వంతెన ఇరువైపులా ప్రమాద సూచిక బోర్డులతో పాటు వంతెన పై రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్స్ బోర్డులు, డీప్ కర్వ్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వార వేగాన్ని నియంత్రిస్తూ ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ ... నగరంలో పలు ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ర్యాష్ డ్రైవింగ్ తో వేగ నియంత్రణ కోల్పోవడంతో పాటు వంతెన కర్వ్ ఉన్న చోట సరియైన అంచనా వేయకపోవడం, మద్యం మత్తులో వాహనాలను నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వాహనదారులు ఖచ్చితంగా డ్రైవింగ్ సమయంలో అవగాహన, అప్రమత్తంంగా వుంటే సురక్షితమైన ప్రయాణానికి దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఇ జి. చంద్రశేఖర్ , AE ప్రవీణ్, ఖానాపురం హవేలీ ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్, ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు





**టేకులపల్లి,ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండల కేంద్రంలో బోడు ఎక్స్ రోడ్ సెంటర్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని టేకులపల్లి ఎంపీడీవో, ఎస్సై పోగుల సురేష్ హెచ్చరించారు. ప్రధాన సెంటర్ లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో సిబ్బందితో కలిసి సోమవారం ఎంపీడీవో, ఎస్సై పర్యటించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ముఖ్యంగా దుకాణాల ముందు ఇష్టారీతిన వాహనాలు నిలిపి ఉంచడంతోనే ఇబ్బందులు ఎదుర వుతున్నట్లు గుర్తించారు. దుకాణదారులకు ఒకటికి రెండుసార్లు హెచ్చ రించి పద్ధతి మార్చుకోకుంటే కేసులు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎస్సై మాట్లాడుతూ వ్యాపారస్తులు, వాహనదారులు పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ స్థలాలను చూసుకోవాలని సూచించారు. ఇరువైపుల ఉన్న వ్యాపారులు తమ కస్టమర్ల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపై నిలుపరాదని వారు అన్నారు. రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని, త్రీ వీలర్ ఆటోలు కూడా రోడ్డు పైనే పార్క్ చేస్తూ రూల్స్ అతిక్రమి స్తున్నారని అన్నారు. అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి కార్యదర్శి ఉప్పు దీప్తి, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎవరైనా ప్రేమిస్తారని ఎదురుచూస్తున్నా..

'రన్ రాజా రన్' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి హీరోయిన్‌గా సీరత్ కపూర్ పరిచయం అయ్యారు. ఆ తర్వాత 'టైగర్', 'రాజుగారి గది 2','ఒక్క క్షణం' వంటి చిత్రాల్లో సీరత్ నటనకు ప్రేక్షకులు మంచి మార్కులేవేశారు. సిద్ధూ జొన్నలగడ్డతో తను నటించిన కృష్ణ అండ్ హిజ్ లీల సినిమా ఈ వాలంటైన్స్ డే సందర్భంగా 'ఇట్స్ కాంప్లికేటెడ్' పేరుతో విడుదల కానుంది. ఈ సందర్భంగా సడెన్‌గా హైదరాబాద్‌లో కనిపించిన ఈ బ్యూటీ వాలంటైన్స్ డే ప్లాన్స్ గురించి చెప్పింది. ఎవరితోనైనా ప్రేమలో ఉన్నారా..? అంటూ సీరత్ కపూర్‌ను మీడియా ప్రశ్నించగా అందుకు ఆమె చాలా ఫన్నీగా సమాధానం చెప్పింది. ప్రస్తుతం తాను సింగిల్‌గా ఉన్నాని ఆమె క్లారిటీ ఇచ్చింది. గతంలో కూడా లవర్ లేదని పేర్కొంది. అయితే, ఈ ఫిబ్రవరి 14న వాలంటైన్స్ డే నాడు ఎవరైనా రోజా పువ్వు ఇస్తారేమోనని ఎదురుచూస్తున్నానని చెప్పింది. వాస్తవంగా ఆమెపై పెద్దగా రూమర్స్ వచ్చిన వార్తలు కనిపించవు. చిత్ర పరిశ్రమలోని ప్రతి హీరోయిన్ ఫలానా వ్యక్తితో డేటింగ్ అంటూ రూమర్స్ రావడం కామన్‌గా మారింది. కానీ, సీరత్‌పై అలాంటివి కనిపించవ్. తాజాగా ఆమె చేసిన కామెంట్‌తో ఫిబ్రవరి 14న ఆమెకు చాలా రోజా పూలు రావచ్చని నెటిజన్లు తెలుపుతున్నారు. గతంలో కూడా లవ్ లవ్ ప్రపోజల్స్ గురించి ఆమె ఇలా చెప్పింది. కాలేజ్ డేస్‌లో కొంతమంది అబ్బాయిలు ప్రపోజ్ చేశారని ఆమె తెలిపింది. అబ్బాయిలు అంత ధైర్యంగా అమ్మాయిలకు ఎలా ప్రపోజ్ చేస్తారా..? అని నవ్వుకునేదాన్ని. 'ఆ విషయంలో అబ్బాయిలంటే నాకు గౌరవం ఏర్పడింది. అయితే నేను ఎవరి లవ్‌నీ అంగీకరించలేదనుకోండి (నవ్వుతూ). షూటింగ్‌లు ఆరంభమయ్యాక రొమాంటిక్ సీన్స్ చేయాలంటే.. కథలోని పాత్ర డిమాండ్ చేస్తే ఆ సీన్స్‌లో నటిస్తాను. తప్పదు' అని పేర్కొంది.




# ఎవరైనా ప్రేమిస్తారని ఎదురుచూస్తున్నా.. ఒకప్పటి ట్రెండింగ్ బ్యూటీ

'రన్ రాజా రన్' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి హీరోయిన్‌గా సీరత్ కపూర్ పరిచయం అయ్యారు. ఆ తర్వాత 'టైగర్', 'రాజుగారి గది 2','ఒక్క క్షణం' వంటి చిత్రాల్లో సీరత్ నటనకు ప్రేక్షకులు మంచి మార్కులేవేశారు. సిద్ధూ జొన్నలగడ్డతో తను నటించిన కృష్ణ అండ్ హిజ్ లీల సినిమా ఈ వాలంటైన్స్ డే సందర్భంగా 'ఇట్స్ కాంప్లికేటెడ్' పేరుతో విడుదల కానుంది. ఈ సందర్భంగా సడెన్‌గా హైదరాబాద్‌లో కనిపించిన ఈ బ్యూటీ వాలంటైన్స్ డే ప్లాన్స్ గురించి చెప్పింది. ఎవరితోనైనా ప్రేమలో ఉన్నారా..? అంటూ సీరత్ కపూర్‌ను మీడియా ప్రశ్నించగా అందుకు ఆమె చాలా ఫన్నీగా సమాధానం చెప్పింది. ప్రస్తుతం తాను సింగిల్‌గా ఉన్నాని ఆమె క్లారిటీ ఇచ్చింది. గతంలో కూడా లవర్ లేదని పేర్కొంది. అయితే, ఈ ఫిబ్రవరి 14న వాలంటైన్స్ డే నాడు ఎవరైనా రోజా పువ్వు ఇస్తారేమోనని ఎదురుచూస్తున్నానని చెప్పింది. వాస్తవంగా ఆమెపై పెద్దగా రూమర్స్ వచ్చిన వార్తలు కనిపించవు. చిత్ర పరిశ్రమలోని ప్రతి హీరోయిన్ ఫలానా వ్యక్తితో డేటింగ్ అంటూ రూమర్స్ రావడం కామన్‌గా మారింది. కానీ, సీరత్‌పై అలాంటివి కనిపించవ్. తాజాగా ఆమె చేసిన కామెంట్‌తో ఫిబ్రవరి 14న ఆమెకు చాలా రోజా పూలు రావచ్చని నెటిజన్లు తెలుపుతున్నారు. గతంలో కూడా లవ్ లవ్ ప్రపోజల్స్ గురించి ఆమె ఇలా చెప్పింది. కాలేజ్ డేస్‌లో కొంతమంది అబ్బాయిలు ప్రపోజ్ చేశారని ఆమె తెలిపింది. అబ్బాయిలు అంత ధైర్యంగా అమ్మాయిలకు ఎలా ప్రపోజ్ చేస్తారా..? అని నవ్వుకునేదాన్ని. 'ఆ విషయంలో అబ్బాయిలంటే నాకు గౌరవం ఏర్పడింది. అయితే నేను ఎవరి లవ్‌నీ అంగీకరించలేదనుకోండి (నవ్వుతూ). షూటింగ్‌లు ఆరంభమయ్యాక రొమాంటిక్ సీన్స్ చేయాలంటే.. కథలోని పాత్ర డిమాండ్ చేస్తే ఆ సీన్స్‌లో నటిస్తాను. తప్పదు' అని పేర్కొంది.

# చెత్త రికార్డును ఇంగ్లాండ్‌కు ట్రాన్స్‌ఫర్ చేసిన టీమిండియా

వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధికంగా 300ం స్కోర్లు చేసి ఓడిన జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. కానీ, ఈ ర్యాంకింగ్‌లో భారత జట్టు ఇప్పుడు వెనుకబడింది. విశేషమేమిటంటే ఇంగ్లాండ్‌ను ఓడించిన భారత జట్టు ఈ దారుణమైన రికార్డును ట్రాన్స్‌ఫర్ చేయడం విశేషం. అవును, వన్డే క్రికెట్‌లో 300ం పరుగులు చేసిన తర్వాత అత్యధిక సార్లు ఓడిపోయిన జట్టుగా టీమ్ ఇండియా చెత్త రికార్డును లిఖించింది. భారత జట్టు 136 సార్లు 300 కంటే ఎక్కువ పరుగులు చేసింది. ఈక్రమంలో 27 సార్లు ఓడిపోయింది. ఆ విధంగా, అత్యధిక సార్లు 300ం పరుగుల తేడాతో ఓడిపోయిన జట్టుగా టీం ఇండియా రికార్డు సృష్టించింది.
కానీ, కటక్‌లో జరిగిన రెండో వన్డేలో భారత్ విజయం సాధించడంతో, ఈ దారుణమైన రికార్డు ఇంగ్లాండ్‌కు చేరింది. బారాబతి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 305 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమితో, ఇంగ్లాండ్ వన్డే క్రికెట్ చరిత్రలో 300ం పరుగులు చేసిన తర్వాత అత్యధిక సార్లు ఓడిన జట్టుగా నిలిచింది. ఇంగ్లీష్ జట్టు 99 మ్యాచ్‌ల్లో 300 కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఈ సమయంలో 28 సార్లు ఓడిపోయారు. దీంతో అత్యధిక ఓటములు ఎదుర్కొన్న జట్టుగా ఇంగ్లండ్ జట్టు నిలిచింది.

**300ం స్కోరు చేసిన తర్వాత అత్యధిక సార్లు ఓడిపోయిన జట్లు..**





వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌ల్లో ఓడిన జట్ల జాబితాలో ఇంగ్లాండ్ 300ం పరుగులు చేసి అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో భారత జట్టు ఉంది.
ఇంగ్లాండ్ 99 మ్యాచ్‌ల్లో 300ం పరుగులు చేసి, 28 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. భారత జట్టు 136 మ్యాచ్‌ల్లో 300 కంటే ఎక్కువ పరుగులు చేసింది. ఈసారి 27 సార్లు ఓడిపోయింది. వెస్టిండీస్ జట్టు 62 మ్యాచ్‌ల్లో 300ం పరుగులు చేసింది, వాటిలో 23 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.
శ్రీలంక 87 మ్యాచ్‌ల్లో 300 కంటే ఎక్కువ పరుగులు చేసింది. ఈ సమయంలో వారు 19 మ్యాచ్‌ల్లో ఓడిపోయారు.

## ఛాంపియన్స్ ట్రోఫీ..
## టీమిండియా ప్రయాణానికి ముహూర్తం ఖరారు!?

క్రికెట్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా ప్రారంభం కానుంది. పాక్ జట్టు ఈసారి ఆతిథ్య హోదాలో బరిలోకి దిగనుంది. పాకిస్తాన్ ఓ ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యమివ్వనుండడం 29 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. దీంతో ఈ మెగా టోర్నీని విజయవంతంగా నిర్వహించాలని పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు భావిస్తోంది. అయితే భారత్ ఆడే మ్యాచ్‌లు మొత్తం దుబాయ్ వేదికగా జరగనున్నాయి. భారత్ సెమీఫైనల్, ఫైనల్‌కు చేరినా ఈ మ్యాచ్‌లు కూడా దుబాయ్‌లోనే జరగనున్నాయి. ఇక ఇప్పటికే ఈ ఈవెంట్‌లో పాల్గొనే ఆ దేశ క్రికెట్ బోర్డులు తమ జట్లను సైతం ప్రకటించాయి. ఈ మినీ వరల్డ్‌కప్ కోసం అన్ని దాదాపు అన్ని తమ సన్నాహకాల్లో బీజీబీజీగా ఉన్నాయి. భారత్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడుతుండగా.. దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లు ట్రైసిరీస్‌లో తలపడుతున్నాయి.

**ముహూర్తం ఖరారు..**

కాగా మెగా టోర్నీ కోసం భారత జట్టు దుబాయ్ వెళ్లేందుకు ముహర్తం ఖారారైంది. ఫిబ్రవరి 15న రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా దుబాయ్‌కు పయనం కానుంది. భారత జట్టు ప్రస్తుతం మూడు వన్డేల ద్వైపాక్షిక సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడుతోంది. ఇప్పటికే రెండు వన్డేల ముగియగా.. ఆఖరి వన్డే బుధవారం(ఫిబ్రవరి 12) జరగనుంది. ఆ తర్వాత రెండు రోజులు విశ్రాంతి తీసుకుని ఈ మెగా టోర్నీలో పాల్గొనేందుకు రోహిత్ సేన వెళ్లనుంది.



అదేవిధంగా స్పోర్ట్స్ టాక్ రిపోర్ట్ ప్రకారం.. భారత జట్టు ఎటువంటి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడకుండానే నేరుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.సాధారణంగా ప్రతీ ఐసీసీ ఈవెంట్‌కు ముందు ఆయా జట్లు కనీసం ఒక ప్రా?క్టీస్ మ్యాచ్ అయినా ఆడుతాయి. తొలుత భారత్ కూడా యూఏఈ లేదా బంగ్లాదేశ్‌తో ఓ వార్మ్‌ప్ మ్యాచ్ ఆడనున్నట్లు వార్తలు వినిపించాయి. కానీ జట్ల బీజీ షెడ్యూల్ కారణంగా వార్మ్‌ప్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఐసీసీకి వీలుపడలేదు. ఇక ఈ మెగా టోర్నీలో భారత జట్టు తమ తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న దాయాది పాకిస్తాన్‌తో టీమిండియా అమీతుమీ తెల్చుకోనుంది.

**ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు**

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్య, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, షమీ, అర్ష్‌దీప్ సింగ్

# స్పోర్ట్స్

## సౌతాఫ్రికాతో మ్యాచ్.. కేన్ మామ సూపర్ సెంచరీ!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు పాకిస్తాన్ వేదికగా న్యూజిలాండ్, సౌతాఫ్రికా, పాక్ మధ్య ముక్కోణపు వన్డే సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా సోమవారం రెండో మ్యాచ్‌లో లహోర్ వేదికగా న్యూజిలాండ్-దక్షిణాఫ్రికా జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన విలియమ్సన్ టీ20 తరహాలో తన ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. కేన్ క్రీజులోకి వచ్చినప్పటి నుంచే తన ట్రేడ్ మార్క్ షాట్లతో అభిమానులను అలరించాడు. ఈ క్రమంలో కేవలం 72 బంతుల్లోనే తన 14వ వన్డే సెంచరీని కేన్ మామ అందుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు 11 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. అంతేకాకుండా 305 పరుగుల లక్ష్య చేధనలో డెవాన్ కాన్వేతో కలిసి 187 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని విలియమ్సన్ నెలకొల్పాడు. ప్రస్తుతం కేన్ 103 పరుగులతో తన బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నాడు. బ్లాక్ క్యాప్స్ విజయానికి 85 బంతుల్లో 68 పరుగులు కావాలి. ఈ మ్యాచ్‌లో సెంచరీతో మెరిసిన విలియమ్సన్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ రికార్డును విలియమ్సన్ సమం చేశాడు. ఏబీడీ తన కెరీర్‌లో 420 మ్యాచ్‌లు ఆడి 47 సెంచరీలు నమోదు చేయగా.. విలియమ్సన్ కూడా ఇప్పటివరకు 47 శతకాలు నమోదు చేశాడు. కేన్ మరో సెంచరీ సాధిస్తే డివిలియర్స్‌ను అధిగమిస్తాడు. అదే విధంగా విదేశీ గడ్డపై వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన రెండో న్యూజిలాండ్ ప్లేయర్‌గా కేన్ నిలిచాడు. విలియమ్సన్ ఇప్పటివరకు విదేశాల్లో 6 వన్డే సెంచరీలు చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ మార్టిన్ గప్టిల్(7) ఉన్నాడు. ఇక ఓవరాల్‌గా కివీస్ తరపున అత్యధిక వన్డే సెంచరీలు జాబితాలో విలియమ్సన్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ లిస్ట్‌లో కివీ దిగ్గజం రాస్ టేలర్(21) ఉన్నాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967